


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 30-01-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 120 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావొద్దు

- మీ కలల్ని పిల్లలపై రుద్దకండి
- పరీక్ష పే చర్చా కార్యక్రమంలో ప్రధాని మోదీ



దిల్లీ: పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావొద్దని, పరీక్షలే జీవితం కాదని ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు వారి కలల్ని పిల్లలు నెరవేర్చాలని తరువాయి 2లో..

## విభజన హామీలు అమలు చేయండి

### ఉపరాష్ట్రపతి వెంకయ్యను కలిసిన కొణతాల



న్యూఢిల్లీ: ఏపీకి కేంద్రం ఇచ్చిన విభజన హామీలను అమలు చేయాలని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును కొణతాల రామకృష్ణ కోరారు. మంగళవారం కొణతాల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం వెంకయ్యను కలిసింది. విభజన హామీల అమలుపై చర్చించింది.

ఈ సందర్భంగా కొణతాల మీడియాతో మాట్లాడుతూ ఛలో ఢిల్లీ కార్యక్రమం, ఆంధ్రుల జనఘోష నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం వెంకయ్య నాయుడును కలిశామన్నారు. ఆంధ్రాకు జరుగు తున్న అన్యాయాన్ని వివరించామన్నారు.

ఆనాడు రాష్ట్ర విభజన సమయంలో తరువాయి 2లో..

# పోలీసు శాఖ మెరుగుకు భారీ సంస్కరణలు

- అర్హులకు పదోన్నతులు కల్పించాం
- సిఎస్ఆర్ నిధులతో భవన నిర్మాణాలు
- నేరనియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు
- ఎండాడలో ఏసీపి కార్యాలయానికి భూమి పూజ





మధురవాడ : మహావిశాఖ 6వ వార్డు ఎండాడలో మంగళవారం రెండు కోట్లు రూపాయలు వ్యయంతో దివీస్ సౌజన్యంతో నిర్మిస్తున్న భీమిలి జోన్ ఏసీపి కార్యాలయ సముదాయానికి మంత్రి గంటా , డీజీపీ ఆర్ .పి. ఠాకూర్, జేసీ సృజనతో కలిసి హోం మంత్రి నిమ్మకాయల చిన రాజప్ప భూమి పూజ చేసారు .

ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు పోలీస్ శాఖలో భారీ సంస్కరణలు తీసుకొస్తున్నా మని అందులో భాగంగా విశాఖ కమిషనరేట్ పరిధిలో 75 కోట్లతో 16 నిర్మాణాలు చేపడుతున్నామని పోలీసులకు పదోన్నతులు కల్పించి వారికి సంతోషాన్ని ఇచ్చామని వారు తెలిపారు.

అదేవిధంగా సైబర్ క్రైమ్ నివారణ, ఆధునిక టెక్నాలజి వినియోగించి నేర నియంత్రణ చేస్తున్నామన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా 75 పోలీస్ స్టేషన్లు నూతనంగా నిర్మిస్తున్నామని ఇప్పటికే 40 పూర్తయి వినియోగంలోకి తెచ్చామని తెలిపారు.

మంత్రి గంటా మాట్లాడుతూ ప్రజలకు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలిసులు భరోసా ఇస్తున్నారు, నగరంలో ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి శాంతి భద్రతలు కాపాడుతున్నామని తెలిపారు.

విశాఖకు హార్ట్ లాంటి ప్రాంతం మధురవాడలో దివీస్ యాజమాన్యం సి యస్ ఆర్ నిధులతో ఏసీపీ కార్యాలయం నిర్మించడం అభినందనీయమని కితాబిచ్చారు . ఈ కార్యక్రమంలో తరువాయి 2లో..

## నేటి నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

### స్పీకర్ కోడెల శివప్రసాదరావు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు సమావేశాల నిర్వహణపై సచివాలయ, పోలీసుల ఉన్నతాధికారులతో మంగళవారం భేటీ అయ్యారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. గవర్నర్ ప్రసంగంతో అసెంబ్లీ సమవేశాలు ప్రారంభమవుతాయి.

## ఫెర్నాండెజ్ మరణం దేశానికి తీరనిలోటు

### ఫెర్నాండెజ్ మృతి పట్ల జగన్ సంతాపం



హైదరాబాద్: మాజీ రక్షణమంత్రి జార్జి ఫెర్నాండెజ్ మృతి పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు, ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణంతో దేశం ఒక బలమైన సోషలిస్టు నేతను కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. అవిశ్రాంత పోరాట యోధుడిగా, బలమైన సోషలిస్టు నేతగా ఫెర్నాండెజ్ చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. ఫెర్నాండెజ్ మరణం దేశానికి తీరనిలోటని, కేంద్రమంత్రిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు వైఎస్ జగన్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న జార్జి ఫెర్నాండెజ్(88) మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఫెర్నాండెజ్ మృతిపై ఇప్పటికే రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్ర మోదీ, తెలంగాణ సీఎం కేసీఆర్, పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## చట్టం అందరికీ చట్టమే.. కానీ కొందరికి చుట్టం కాకూడదు

- టిడిపి తాటాకు చప్పుళ్లకు వైసిపి బెదరదు
- తప్పుడు సర్వేల పేరుతో పోలీసు జులుంను వ్యతిరేకిస్తాం
- వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ



వార్త 2వ పేజీలో..

## ఆటో మొబైల్ రంగం పారిశ్రామిక హబ్‌గా అనంతపురం

- తక్కువ సమయంలో కియా నిర్మాణం
- రాయలసీమను రతనాల సీమ చేస్తా
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



అనంతపురం: దక్షిణ కొరియా, ఏపీకి ఎన్నో సారూప్యతలు ఉన్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా ఎర్రమంచిలో ప్రతిష్ఠాత్మక కియా కార్ల సంస్థ నుంచి తొలి కారు విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తక్కువ సమయంలో కియా మోటార్ ప్లాంట్ నిర్మాణం చేపట్టామని సీఎం చెప్పారు. 2017లో నిర్మాణం ప్రారంభించి ట్రయల్ ప్రొడక్షన్ స్థాయికి చేరుకుందని చెప్పారు. కొరియా, ఏపీ ప్రజలు ఎక్కడైనా నెగ్గుకురాగలరని అన్నారు.

కియా పెట్టుబడులతో అనంతపురం ప్రాంతం ఆటో మొబైల్ పారిశ్రామిక హబ్‌గా మారుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. కొరియా రాయబారి ఏపీకి బ్రాండ్ అంబాసిడర్‌గా తరువాయి 2లో..




## ఏపీకి జరిగిన అన్యాయంపై సమైక్యంగా పోరాడాలి

### కలిసి పనిచేస్తామని అన్ని పార్టీలూ చెప్పాయి

### భాజపా, కాంగ్రెస్‌లను తప్పుపట్టవద్దు

### ఏదైనా రాజ్యాంగబద్ధంగా జరగాల్సిందే

### మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్

విజయవాడ: రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఎవరూ మర్చిపోకూడదని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. భాజపా, కాంగ్రెస్‌ను తప్పుపట్టడం కాదని.. ఏదైనా రాజ్యాంగబద్ధంగా జరగాలని ఆయన వివరించారు. విభజన హామీలు, కేంద్రం నుంచి రావాల్సిన నిధుల అంశంపై విజయవాడలో ఉండవల్లి అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం తరువాయి 2లో..



# కుటుంబ ఆదాయం పెంచే దిశలో ప్రభుత్వ చొరవ





విజయనగరం : ప్రతీ కుటుంబానికి రూ.10వేలకు మించి ఆదాయం సంపాదించే మార్గం చూపించాలని రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా పేద, బడుగు, బలహీన వర్గాల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. ప్రతీ కుటుంభానికి 10వేలకు మించి ఆదాయం సంపాదించే మార్గం చూపించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదరణ పథకం ద్వారా ఆధునిక పనిముట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. మంగళవారం ఆదరణ పథకంలో భాగంగా లబ్ధిదారులకు పనిముట్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీసాల గీత ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రావడం తెలుగు ప్రజల అదృష్టమన్నారు. ప్రజల సంతృప్తినే సూచికగా తీసుకొని పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి ప్రశంసనీయుడని కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజలే ముందు, పేదరికంపై గెలుపు అనే నినాదాలతో అసాధ్యాన్ని సుసాధ్యం చేయగల ముఖ్యమంత్రి పాలనలో పనిచేయడం అదృష్టమని, నిరంతరం పేదల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి వివిధ రకాల ఆస్తులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్-2 జె.సీతారామారావు, విజయనగరం ఆర్‌డిఓ మురళీ, మున్సిపల్ కమిషనర్ టి.వేణుగోపాల్, ఎంపిడిఓ శ్రీరామ్మూర్తి, అసిస్టెంట్ కమిషనర్ కనకమహాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళీ మోహన్, జడ్పీటీసీ తుంపల్లి రమణ, కౌన్సిలర్లు మైలపల్లి పైడిరాజు, కోంఢ్రు శ్రీను, గార సత్యనారాయణ, కొర్నాన రాజ్యలక్ష్మి, సుంకరి విజయలక్ష్మి, కెల్ల వరలక్ష్మి, చెన్నా రూపవాణి కిలాన పార్వతి, మేకా అనంతలక్ష్మి, వెలిచేటి మణికుమారి, బొబ్బాది త్రినాధ్, కంఠ మీనాకుమారి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కెఎం భాషా, వైస్ ఎంపిపి వేచలపు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు ఆల్తి బంగారుబాబు, ఉండ్రాళ్ల వెంకటప్పారావు, కెంగువ శ్రీనివాసరావు, గంటా పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామా తెలుగుదేశం పార్టీ

## పెందుర్తి ఎమ్మెల్యే బండారు



పరవాడ:అభివృద్ధికిచిరునామా తెలుగుదేశం పార్టీ అని స్దానికశాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. ఈయన మంగళ వారము పరవాడ మండలము పి.బోనంగి గ్రామంలో పలు అభివృద్ధి కార్య క్రమాలును ప్రారంభించారు. పదిహేను లక్షలు రూపాయాలు ఎమ్ జిఎన్ అర్ జిఎస్ నిధులు వెచ్చించి నిర్మించిన గ్రామపంచాయితీ కార్యాలయమును, 68 లక్షలుతోవెన్నెలపాలెం నుండి పి.బోనంగి వరుకు నిర్మించినరహదారిని అయన చేతులు మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి టిడిపితోనే సాధ్యపడు తుందని ఈ సంధర్భంగా అయన అన్నారు. అనంతరము చంద్రన్నవిలేజ్ మాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాదేశిక సభ్యులు పైల జగన్నాదరావు, ఎంపిపిమాసవరపు అప్పల నాయుడు, వైస్ ఎంపిపి చింతకాయల ముత్యాలుసుజాత, తహశీల్ధార్ కె.వి.వి.శివ, విద్యాశాఖాఅదికారి సునీత, ఇఒఅర్‌డి హేమ సుందర్, గొర్లివాని పాలెం ఎంపిటిసి సభ్యులు డాక్టర్ గొర్లిశ్రీను వాసురావు, వెన్నెల పాలెం ఎంపిటిసి సభ్యులు పైల సన్యాశిరావు, నాయ కులు రాయవరపు దేముడు తదితరులు పాల్గొన్నారు.



**37వవార్డు వార్డ్ పరిధిలో మంగళవారంగల ఇందిరానగర్-1 కమ్యూనిటీ హాల్ నందు ప్రజాసాధికార సర్వే జరగక ఇబ్బంది పడుతున్న వారికి 37 వవార్డు అధ్యక్షులు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు దగ్గరుండి అధికారులతో సంప్రదించి ప్రజాసాధికార సర్వే చేయించారు.**

# ఎమ్మెల్యే వాసుపల్లి ఆధరణ మెగా మేళా విజయవంతం



విశాఖపట్నం : పేదల ఇళ్లల్లో.ఆధరణ కొత్త నంతోషాలుతీనుకువచ్చిందని..ఎమ్మెల్యే 'వాసుపల్లి గణేష్‌కుమార్ వ్యాఖ్యానించారు. విశాఖదక్షిణం, టర్నర్ చౌత్రీ లో..ఆధరణ మెగా మేళా నిర్వహించారు. లబ్ధిదారులకు..వాషింగ్ మెషీన్లు, కుట్టుమిషన్లు, కార్పెంటరీ కిట్స్ ఎమ్మెల్యేపంపిణీ చేశారు. ఈ సందర్భంగా.. గత ప్రభుత్వాలు పేదలను నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. పేదల జీవనో పాధి మెరుగు పరచడానికి, వారు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం సిఎం చంద్రబాబు అద్భుతమైన ఆధరణ పధకాన్నీ తీసుకువచ్చారన్నారు. ఆధరణ.. పేదలకళ్లల్లో..వారి జీవితాల్లో..కొత్త వెలుగులు నింపిందన్నారు. తక్కువకాలంలోనే ఆధరణ పధకం పేదలకు ఎంతగానో చేరువైందన్నారు. నిరపేదలందరూ ఈ పధకాన్నీసద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రతీ కుటుంబం ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. యూసీడీ పిడి శ్రీనివాస్, ఈడీలు గీతాదేవీ, సుబ్రమణ్యం, ఏపిడి నాగమణి డొకరసిఎం రమణ, బెహరా వెంకట రత్నం, బంగారిరవిశంకర్, హనీఫ్ సింహాద్రిప్రసాద్, ఎఫ్.రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రలేఖనం సృజనాత్మక కళ

## - పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపల్ మెహర్‌బాబు



విజయనగరం : చిత్రలేఖనం సృజనాత్మక కళ అని పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపల్ బి.మెహర్‌బాబు అన్నారు. అలయన్స్‌క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-105 ఆధ్వర్యంలో ఫోర్ట్‌సిటీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఒక్కరిలో ఏదో ఒక ప్రత్యేకత నిబిడీకృతమై ఉంటుందని, దానిని వెలికితెచ్చేందుకు పోటీలు దోహదపడతాయని, విద్య పరిమాణాత్మకంగా కాకుండా గుణాత్మకంగా ఉండాలని, వివిధ సబ్జక్టులలో పాఠ్యాంశాలపై పరిజ్ఞానంతో పాటు ఆటల్లోను రాణించాలని అన్నారు. విద్యార్ధులు మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండాలని ఆ దిశలో కృషిచేయాలని అన్నారు. చిత్రలేఖనం పోటీలలో విజేతలకు ఈ సందర్భంగా క్లబ్ గవర్నర్ సముద్రాల గురు ప్రసాద్‌తో కలసి పోలీస్ శిక్షణా కళాశాల ప్రిన్సిపల్ మెహర్‌బాబు బహుమతులను, పతకాలను ప్రదానం గావించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జోన్ ఛైర్‌పర్సన్ గోటేటి హిమబిందు, వనితాక్లబ్ అధ్యక్షురాలు ఎం సుభద్రాదేవి, పిటిసి రిజర్వ్ ఇనస్పెక్టర్ కె.శ్రీరాములు, పాఠశాల కరస్పాండెంట్ మధు, ప్రిన్సిపల్ మండా రవి తదితరులు పాల్గొన్నారు.

## గృహాలకు జర్నలిస్టులు త్వరపడండి

విజయనగరం: అక్రిడిటేషన్ జర్నలిస్టులు గృహాల మంజూరు కోసం 606 దరఖాస్తులు చేసుకున్నారని, అయితే ఇందులో 400 దరఖాస్తులు ఆన్‌లైన్ చేయడం జరిగిందని సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు డి.నాగార్జున తెలిపారు. కొంత మంది రేషన్ కార్డు, అనుభవం సర్టిఫికెట్లు తదితర వివరాలు సమర్పించలేదని, రెండు రోజుల్లో వివరాలు సదరు శాఖకు సమర్పించాలని అన్నారు.

# అలిగిన వేళనే చూడాలి!... ప్రోటోకాల్‌పై పేచీ...



విజయనగరం : "జెండాపై కపిరాజు" అంటూ వేదికపై ఒక అధికారి తన గానకళతో ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్నాడు. అందులో "ఒక్కండును...నీ వెంట..రారు"..అనే పదం వచ్చింది. అంతే! వేదిక ఎక్కవలసిన ఒక పెద్దాయన దిగ్గున లేచి ఈసభను నేను "బాయ్‌కాట్" చేస్తున్నాని చరచరా తన చాంబర్‌లోకి వెళ్ళిపోయారు. విషయం అక్కడున్న కొందరికి వెంటనే తెలియలేదు. అయితే ఆ సభకు వచ్చిన జిల్లా జాయింట్ కలెక్టర్ జె.వెంకటరమణ, జె.సి-2 సీతారామారావు విషయం కనుక్కున్నారు. వేదికపై ఉన్న బేనర్‌లో తన హెూదాను కించపరుస్తూ క్రిందన తన ఫొటోను, పేరును వేశారని తెలిసింది. ఆ విషయమై అక్కడ ఉన్న ఒక అధికారికి చెప్పినా పెద్దగా స్పందించలేదు. సరికదా మనవాళ్ళే అన్నట్టు చూసిచూడనట్టు ఉన్నారు.

దాంతో కోపం చిర్రెత్తింది. ఇది మంగళవారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా జరిగిన సంఘటన. వివరాల్లోకి వెళితే... ఆదరణ పథకంలో లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ చేపట్టింది. దీనిలో స్థానిక ఎమ్మెల్యే మీసాలగీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. వేదికపై కట్టిన బేనర్‌లో ప్రోటోకాల్ మరిచి మున్సిపల్ చైర్మన్ పేరును బేనర్ అడుగున వేశారు. దాంతో ప్రోటోకాల్ పాటించరా అని కమీషనర్‌ను నిలదీయగా అదిసరిగానే ఉందనే సమాధానం రావడంతో...వెంటనే నేను ఈ సభను బాయ్‌కాట్ చేస్తున్నానని తన చాంబర్‌లోకి వెళ్ళిపోయారు. దాంతో అంతా అవాక్కు అయ్యారు. వెంటనే జిల్లా జాయింట్ కలెక్టర్, జె.సి-2, ఎమ్మెల్యే మీసాలగీత తదితరుల తన చావబర్‌కు వెళ్ళి జరిగిన పొరపాటుకు మనం మన్నించాలని బతిమలాడారు. తాను సేమిరా ఒక పట్టాన అంగీకరించలేదు.

అయితే పదేపదే వారిని బుజ్జగించి ఎట్టకేలకు ఒప్పించేసరికి అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ లోగా వేదికపై మరొక బేనర్ తగిల్చారు. దాంతో ఆదరణకు అర్థం వచ్చిందని అంతా తమ పనిలో తాము ములిగిపోయారు.

మొదటి పేజీ తరువాయి

## పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావొద్దు

అనుకోవద్దని తెలిపారు. మోదీ మంగళవారం పరీక్ష పే చర్చా కార్యక్రమం ద్వారా రెండోసారి విద్యార్థులతో సమావేశమయ్యారు. ఢిల్లీలోని తాల్కటోరా స్టేడియంలో దాదాపు రెండు వేల మంది విద్యార్థులు, ఉపాధ్యాయులతో పరీక్షలు, తదితర అంశాలపై మాట్లాడారు. గత ఏడాది కేవలం ఢిల్లీ, ఎన్సీఆర్ ప్రాంతాల్లోని విద్యార్థులే ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కానీ ఈసారి దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలతో పాటు రష్యా, నేపాల్, నైజీరియా, ఇరాన్, దోహా, కువైట్, సౌదీ అరేబియా, సింగపూర్‌లలో చదువుతున్న పలువురు భారతీయ విద్యార్థులు కూడా వచ్చారు.

పరీక్షలు ముఖ్యమైనవి కానీ.. అవి మన జీవితానికే పరీక్షలు కావని, అవి జీవితాలను ఆపవని అన్నారు. తల్లిదండ్రులు వారి కలల్ని పిల్లలపై రుద్దొద్దని సూచించారు. తమ కలలు పిల్లలు నెరవేర్చాలని అనుకోవడంతో చిన్నారులపై భారం పెరుగుతుందని, అలా చేయకూడదని చెప్పారు. పిల్లలు విఫలమైనప్పుడు కూడా తల్లిదండ్రులు చిన్నారుల వెన్ను తట్టి ప్రోత్సహించాలని తెలిపారు. తన కొడుకు ఆన్‌లైన్ గేమ్స్‌పై చాలా ఆసక్తి చూపుతున్నాడని, ఏం చేయాలని ఓ తల్లి మోదీని ప్రశ్నించగా.. అది పబ్జి నా అని మోదీ అడిగారు. రోజులోని 24 గంటలు ఎలా ఉపయోగించుకోవాలో తెలుసుకోవాలని మోదీ విద్యార్థులకు సూచించారు. సమయం సద్వినియోగం చేసుకోవడానికి ఎంబీఏలు అవసరం లేదని అన్నారు.

## విభజన హామీలు అమలు చేయండి

రాజ్యసభలో ప్రత్యేక హోదాకు వెంకయ్య మద్దతు పలికిన విషయాన్ని గుర్తు చేశామన్నారు. హోదా అంశాన్ని, దాన్ని చట్టంలో కల్పించారని, కానీ అమలు జరగే తీరులో లోపాలున్నాయని.. ఏపీకి న్యాయం చేయాలని కోరామని కొణతాల చెప్పారు. తాము చేసిన విజ్ఞప్తిపై వెంకయ్యనాయుడు సానుకూలంగా స్పందించారని, ఏపీకి చేతనైనంత సాయం చేస్తామని హామీ ఇచ్చారని కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు.

## పోలీసు శాఖ మెరుగుకు భారీ సంస్కరణలు

డీజీపీ ఆర్ .పి. ఠాకూర్, పోలీస్ కమీషనర్ మహేష్ చంద్ర లడ్డా , జేసీ సృజన, దివీస్ కంపెనీ ప్రతినిధులు, పోలీస్ ఉన్నత అధికారులు, టీడీపీ 6 వ వార్డ్ అధ్యక్షుడు గోపి , జన్మభూమి కమిటీ సభ్యులు దొరబాబు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. విశాఖలో పలు పోలీసు సంక్షేమ పథకాలు ద్వారా 70 కోట్ల రూపాయల వ్యయంతో పోలీసు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ఎండడాలో నూతన పోలీసు ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ప్రారంభించిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హోంశాఖ మంత్రి, నిమ్మకాయల చినరాజప్ప ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## ఆటో మొబైల్ రంగం పారిశ్రామిక హబ్‌గా అనంతపురం

మారారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో హీరో మోటార్స్, అపోలో టైర్, అశోక్ లేలాండ్, భారత్ ఫోర్డ్ వంటి సంస్థలు భారీగా పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. పరిశ్రమలను ఆకట్టుకునేందుకు ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ వంటి విధానాలు తీసుకొచ్చామని చంద్రబాబు వివరించారు. కియా మోటార్స్‌కు భారత్ అతిపెద్ద మార్కెట్ అవుతుందని.. ఏపీని సొంత ప్రాంతంగా భావించాలని కొరియా అధికారులు, సిబ్బందికి సీఎం సూచించారు. భారత్‌తో తమ బంధం సుదీర్ఘమైనదని కియా మోటార్స్ ఎండీ కుక్యున్ షిన్ అన్నారు. అనంతపురం ప్లాంట్‌ను త్వరితగతిన నిర్మించేందుకు ఏపీ సహకరించిందంటూ రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఒకటి కరవుసీమలో కియా కార్లు పరుగెత్తడం అయితే రెండోది కృష్ణా జలాల పరవళ్లు అని చెప్పారు. ఒకే రోజు రెండు శుభకార్యాల్లో పాల్గొనడం తన అదృష్టమన్నారు. మొబైల్ ఫోన్ల తయారీ హబ్‌గా రాష్ట్రాన్ని చేశామన్న చంద్రబాబు.. దేశంలో సగటున తయారయ్యే 10 ఫోన్లలో 3 మన రాష్ట్రం నుంచే ఉన్నాయని చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడుల కోసం కాలికి బలపం కట్టుకుని తిరిగానని గుర్తుచేశారు. ఆ కృషితోనే అనేక పరిశ్రమలు వస్తున్నాయన్నారు. భాజపా, వైకాపా కుమ్మక్కై రాష్ట్రాన్ని అప్రతిష్ఠపాలు చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే పెట్టుబడులు రాకుండా కుతంత్రాలు పన్నుతున్నారని చంద్రబాబు దుయ్యబట్టారు.

రాజమహేంద్రవరంలో నిర్వహించిన జయహో బీసీ సదస్సుతో వైకాపా బెంబేలెత్తుతోందని సీఎం ఎద్దేవా చేశారు. ఆ సభ మరుసటిరోజే ఆ పార్టీ బీసీ నేతలతో సమావేశం ఏర్పాటు చేశారన్నారు. తెదేపాపై దుష్ప్రచారానికి 12 మంది నేతలను వైకాపా వినియోగిస్తోందని మండిపడ్డారు. ఇలాంటి వాటిని ఎక్కడికక్కడ తిప్పికొట్టాలని నేతలకు పిలుపునిచ్చారు. బీసీలకు ఇప్పటివరకు చేసినవి చెబుతూ.. భవిష్యత్తులో ఏం చేస్తామో వివరించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## ఏపీకి జరిగిన అన్యాయంపై సమైక్యంగా పోరాడాలి

జరిగింది. ఈ సమావేశానికి తెదేపా, జనసేన, భాజపా, కాంగ్రెస్, సీపీఐ, ఆమ్‌ఆద్మీ పార్టీల నుంచి ప్రతినిధులు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ తదితరులు హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఉండవల్లి మాట్లాడారు. మనకు దెబ్బ తగిలినప్పుడు ప్రతిస్పందించాల్సి అవసరం ఉందని.. అలా చేయకపోతే సమస్యలు పరిష్కారం కావని ఆయన వ్యాఖ్యానించారు. భారత రాజ్యాంగం ఏర్పడిన తర్వాత ఏ రాష్ట్ర విభజన కూడా ఇలా జరగలేదని, ఏ బిల్లూ ఈ విధంగా ఆమోదం పొందలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం వైరుధ్యాలను పక్కనపెట్టి పనిచేసేందుకు అన్ని పార్టీల నేతలు తమ సంసిద్ధతను తెలిపారని ఉండవల్లి చెప్పారు. వైకాపా, సీపీఎం ఈ భేటీకి హాజరుకాలేదని ఆయన తెలిపారు.

### పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి పోరాడాలి: పవన్

అంతకుముందు ఈ సమావేశానికి హాజరైన జనసేన అధినేత పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ ఏపీకి జరిగిన అన్యాయంపై అందరం పోరాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. అన్ని పార్టీలు ఏకతాటిపైకి రావాలని సూచించారు. రాష్ట్రానికి ఎన్ని నిధులు రావాలన్న దానిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయని.. ఈ సమయంలో కూడా మనం పోరాడకపోతే ఇక ఎప్పటికీ న్యాయం జరగదని పేర్కొన్నారు. మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి రూ.లక్షా 16 వేల కోట్ల నిధులు న్యాయంగా రావాల్సి ఉందని.. వాటినే ఇవ్వాలని తాము కోరుతున్నామని చెప్పారు.

## చట్టం అందరికీ చట్టమే.. కానీ

# కొందరికి చుట్టం కాకూడదు

- టిడిపి తాటాకు చప్పుళ్లకు వైసిపి బెదరదు
- తప్పుడు సర్వేల పేరుతో పోలీసు జులంను వ్యతిరేకిస్తాం
- వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ



విజయనగరంః మంగళవారం పట్టణంలో ప్రదీప్ నగర్‌లో బొత్స అప్పల నరసయ్య ఇంటి ఆవరణలో. జిల్లా వైయస్సార్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది, ఈ సమావేశం అనంతరం జరిగిన మీడియా సమావేశంలో బొత్స సత్యనారాయణ మాట్లాడారు, అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు, రెవిన్యూ మరియు పోలీస్ శాఖల వారితో సర్వేల పేర్లతో ఇంటింటికి తిరుగుతూ. వైయస్సార్ పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తున్నారన్నారు, తీరా అలా సర్వే చేస్తున్న వాళ్లను నియమ పట్టుకుని పోలీసులకు అప్పజెప్తే తిరిగి మా కార్యకర్తలను, నాయకులపై తప్పుడు కేసులు బనాయించి పోలీస్ స్టేషన్‌లో పెట్టడం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నిస్తున్నానన్నారు. పోలీసు యంత్రాంగం అధికార పార్టీకి మద్దతుగా నిలుస్తూ సర్వేలు ఎలాగైనా ఎవరైనా చేసుకోవచ్చునని, విజయనగరం ఎస్పీ ప్రస్తుత విశాఖపట్నం డి ఐ జి పాలరాజ్ చెప్పడం ఇంకా శోచనీయమని, ఆయన వ్యాఖ్యలను నేను ఖండిస్తున్నానని అన్నారు,

సర్వేల పేర్లతో ఫోన్ నెంబర్లు ఆధార్ కార్డులు తీసుకుంటూ ఒంటరిగా ఉన్న మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించే వారిని మేము వ్యతిరేకిస్తామని చెప్పారు. చట్టం అందరికీ చట్టమేనని కానీ కొందరికి మాత్రం అది చుట్టం కాకూడదన్నారు, రాజ్యాంగ వ్యవస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులుపై కూడా ఉందని, అధికారులంతా తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని అధికార పార్టీకి కొమ్ముకాయకుండా రాజ్యాంగానికి కట్టుబడాలని అన్నారు. ఏపీలో వ్యవస్థలు నాశనం అయిపోతున్నాయి. కార్యకర్త నుండి ముఖ్యమంత్రి వరకు దోచుకునే విదంగా పథకాలు రూపొందిస్తున్నారు, డిపిఆర్ ,ఆర్థిక శాఖ పర్మిషన్లు లేకుండానే శంఖుస్తాపనలు చేస్తున్నారు,

టిడిపి నేతల తాటాకు చప్పుల్లకు వైసిపి బెదరదన్నారు,

ఇప్పటి నుంచి ఎవ్వరైన సర్వేల రూపంలో ఇంటికి వచ్చి ఆదార్ కార్డ్ లు అడిగితే సహకరించకండి.వైసిపి బలంగా ఉన్న ప్రాంతాలలో ఓట్ల తొలగింపు జరుపుతున్నారు, ఎవ్వరైన బెదిరింపులకు పాల్పడినదగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టాలని పిలుపునిచ్చారు, కొందరు బీసీ కులాలను షెడ్యూల్ కులాలలో చేరుస్తామని ఈ మాటలు చెప్తున్నారన్నారు , రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు డ్వాక్రా మహిళలకు పోస్ట్ డేటెడ్ చెక్కులు ఇస్తామనడం భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా జరుగుతున్న ప్రక్రియని ఇలాంటి మోసం ఎక్కడా జరగదని అన్నారు.

# ఎన్‌డేంజర్డ్ ఆల్ఫాబెట్స్‌లో ప్రసన్న శ్రీకి స్థానం

### 18 గిరిజన భాషలకు లిపిని అందించిన ఘనత ప్రసన్న శ్రీ సొంతం



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగ ఆచార్యురాలు ఎస్.ప్రసన్న శ్రీకి అరుదైన గౌరవం లభించింది. ఆచార్య ప్రసన్న శ్రీ రూపొందించిన 18 గిరిజన భాషల లిపులు ప్రతిష్టాత్మకమైన ఎన్‌డేంజర్డ్ ఆల్ఫాబెట్స్‌లో స్థానం పొందాయి. ప్రపంచంలోనే అత్యధిక గిరిజన భాషలకు లిపులను తయారు చేసిన మెట్టమెదటి మహిళగా ఆమె రికార్డు సాధించారు.ఎన్‌డేంజర్డ్ ఆల్ఫాబెట్స్ సంస్థ ప్రపంచంలోని లిపి లేని భాషలకు నూతనంగా తయారు చేసిన లిపులను ఈ అట్లాస్‌లో పొందుపరిచారు. ఈమేరకు దీనికి సంబంధించిన సమాచారం ప్రసన్న శ్రీకి అందాయి. మహిళగా అత్యధిక గిరిజన భాషలకు లిపిని సమకూర్చి ప్రసన్న శ్రీ ప్రత్యేక గుర్తింపును సాధించారు.

గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు, వారు వినియోగించే పనిముట్లు, జీవన విధానాన్ని అధ్యయనం చేసి వీటిని రూపిందిచానని ఆచార్య ప్రసన్న శ్రీ తెలిపారు. వారి సంస్కృతులను దూరం చేయకుండా వాటిని ఆధారంగా చేసుకుని లిపులను తయారు చేయడం వీటి ప్రత్యేకమన్నారు.

# వెనుకబడిన వారి సంక్షేమానికి పెద్దపీట

### రాష్ట్ర అత్యంత వెనుకబడిన కులాల సంక్షేమ అధ్యక్షులు కాకి గోవిందరెడ్డి




విశాఖపట్నం : రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలను ఆదుకొని వారి సంక్షేమానికి పెద్దపీట వేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర అత్యంత వెనుకబడిన కులాల సంక్షేమ అధ్యక్షులు కాకి గోవిందరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని పాలించిన అనేక ప్రభుత్వాలు బి.సి. ల సంక్షేమాన్ని విస్మరించాయని అటువంటి సమయంలో స్వర్గీయ ఎన్.టి.ఆర్. వెనుకబడిన వర్గాల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ఆయన ఆశయాల సాధన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వెనుక బడిన వర్గాల కోసం ఆదరణ పథకంతో పాటుగా ఎంబీసీ లకు ఇచ్చే 90% సబ్సిడీ లోన్స్ 30000 నుండి 50000 పెంచడం,ఎంబీసీ లకు 100యూనిట్స్ వరకు ఉచిత కరెంట్ ఇవ్వడం, స్వయం ఉపాధి పథకాలకు వయోపరిమితి 50 నుండి 60 సంవత్సరాలకు పెంచడం, మన ఎంబీసీ లకు 25% సబ్సిడీ తో కార్ లోన్స్ ఇవ్వడం, పారిశ్రామిక వేత్తలుగా చేయడానికి ప్రత్యేక ప్రోత్సహకాలు ఇస్తూ ఖిజ లలో 25% ప్లాట్స్ కేటాయిస్తాము అని తెలిపినారు, కులాల పేరుతో దూసనచేస్తూ మన వ్యక్తిగత గౌరవాన్ని కించపరిచే వారి పైన కఠిన చెర్యలు తీసుకోవడం జరుగుతుందని విదేశీ విద్య కోసం ఇచ్చే లోన్స్ 10లక్షలు నుండి 15లక్షల కు పెంచడం, మన ఎంబీసీ లకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తాము అని, దొమ్మర మరియు బుడబుక్కల వెల్ఫేర్ కమిటీలు ఏర్పాటు చేస్తాము అని తెలిపినారు. ఈ సమావేశంలో రజక సంఘం నాయకులు దువ్వారపు రామారావు, యాదవ సంఘం నాయకులు ఒమ్మి సన్యాసిరావు, రెడ్డిక సంఘం నాయకులు దుక్క లోకేశ్వరరెడ్డి, జంగమ సంఘం నాయకులు పూతి కోటేశ్వరరావు, వెలమ సంఘం నాయకులు పైలా ముత్యాలునాయుడు, గౌరి సంఘం నుండి మళ్ళ శంకరరావు, బైరెడ్డి పోతన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గీతం అడ్మిషన్ల సమాచారం

సాగర్‌నగర్: గీతం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా ఆంగ్ల భాషా, సాహిత్యాలపై ఎమ్.ఎ. ఇంగ్లీష్ పీజీ కోర్సును నిర్వహిస్తున్నారు. ఎమ్.ఎ.ఇంగ్లీష్ కోర్సుతో పాటు ప్రొఫెషనల్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ మరియు సాఫ్ట్ స్కిల్స్ ప్రోగ్రామ్, విదేశీ భాషలలో సైతం సర్టిఫికేట్ కోర్సులను స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ద్వారా నిర్వహిసున్నారు. ఈ కోర్సులలో ప్రవేశం పొందడానికి ఆసక్తిగల విద్యార్థులు గీతం విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్‌ను సంప్రదించవచ్చు. అదనపు సమాచారం కోసం అడ్మిషన్ల డైరక్టర్‌ను 9705748318, 7207361878 నంబర్లలలో సంప్రదించవచ్చు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా నిర్వహిస్తున్న ఎంబిఎ లో ఫైనాన్స్, మార్కెటింగ్, హెచ్‌ఆర్, ఆపరేషన్స్ & సిస్టమ్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌లకు ప్రాక్టీస్ స్కూల్‌గా ఎంబిఎ (హెచ్‌ఆర్) కోర్సుకు అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారికి బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిబిఎ), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (మేనేజ్‌మెంట్ అకౌంటింగ్), బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (బిజినెస్ అనలటిక్స్) కోర్సులకు ఐదేళ్ల ఎంబిఎ కోర్సుకు (ఇంటిగ్రేటెడ్), బికామ్ (ఆనర్స్) కోర్సుకు 2019 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. ఆసక్తి గల విద్యార్థులు గీతం వెబ్‌సైట్ www.gitam.edu/gim ద్వారా దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. గీతం స్కూల్ ఆఫ్ లా ద్వారా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఐదేళ్ల బిబిఎ, ఎల్‌ఎల్‌బి మరియు బిఎ, ఎల్‌ఎల్‌బి కోర్సులలో 2019 సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తున్నారు. అలాగే డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు మూడేళ్ల ఎల్‌ఎల్‌బి కోర్సులో ప్రవేశాలు నిర్వహిస్తున్నారు. జాతీయ స్థాయిలో జరిగే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్-2019) లో ర్యాంకు ఆధారంగా ఈ ప్రవేశాలు ఉంటాయి.

జ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్‌లో 10 బి.టెక్ కోర్సులకు, ఇసిఇ మరియు మెకానికల్ ఇంజనీరింగ్‌లో 6 సంవత్సరాల డ్యూయల్ డిగ్రీ కోర్సులు (బి.టెక్+ఎమ్.టెక్,ఎమ్ఆర్క్ ఎమ్.టెక్ కోర్సులకు, బి.ఫార్మశి, ఎమ్.ఫార్మశి కోర్సులకు, ఐదేళ్ల బి.ఆర్క్ కోర్సుకు గ్యాట్-2019 ప్రవేశ పరీక్షను అఖిల భారత స్థాయిలో దేశంలోని 50 పట్టణాలలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తున్నారు. పూర్తి చేసిన ధరఖాస్తులను 2019 వ సంవత్సరం మార్చి 30వ తేది లోగా అందజేయవలసి ఉంటుంది. ఏప్రి యల్ 5వ తేది నుంచి గీతం వెబ్‌సైట్ www.gitam.edu లో హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చు.. జ గీతం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (జిఎస్‌ఐబి) నిర్వహిస్తున్న ఎమ్‌బిఎ ఇంటర్నేషనల్ బిజినెస్, ఎమ్‌బిఎ ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, ఎమ్‌బిఎ గ్లోబల్ లాగిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్, పీజీ డిప్లొమా ఇన్ బిజినెస్ అనలటిక్స్ కోర్సులలో ప్రవేశానికి గాను జిఎస్‌ఐబి ఎంట్రన్స్ టెస్ట్ (జెట్) నిర్వహిస్తున్నారు. దీనికి ఆన్‌లైన్‌లో www.gsib.org ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

# ఫెర్నాండెజ్ మృతికి నివాళి

విశాఖపట్నం: మంగళవారం జార్జ్ ఫెర్నాండెజ్ అకాల మరణానికి భారతీయ జనతా పార్టీ నగర నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు పి.వి. చలపతిరావు మాట్లాడుతూ జార్జ్ ఫెర్నాండెజ్ అకాల మరణం భారతీయ జనతా పార్టీకి తీరని లోటు అని అన్నారు.

జార్జ్ ఫెర్నాండెజ్ నాతో చాల సన్నిహితంగా ఉండేవారని, ఆయన చాల నిరాడంబరంగా ఉండేవారని, ఆయన జీవన విధానాన్ని చూసి నేను ఆశ్చర్యపోయేవాణ్ణి అన్నారు. ఆయన విశాఖపట్నానికి బిహెచ్‌పివి విషయంలో చాల పెద్ద సహాయం చేసారు అని, 14 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి 450 మంది బిహెచ్‌పివి ఒప్పంద కార్మికులను పర్మనెంట్ ఉద్యోగులుగా మార్చేందుకు గవర్నమెంట్ వారిని ఒప్పించి, యాజమాన్యాన్ని ఒప్పించి రెగ్యులర్ ఉద్యోగులుగా మార్చే విధంగా కృషి చేసారని, ఆయనకు బిహెచ్‌పివి కార్మికులు ఎంతో రుణపడి ఉంటారని తెలిపారు.

వాజ్ పేయి హయాంలో రక్షణ మంత్రిగా పనిచేశారని అన్నారు. అప్పట్లో నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు జార్జ్ ఫెర్నాండెజ్‌ని కలిసేవాణ్ని అని, ఆయన నన్ను ఎంతో ఆప్యాయంగా పేరు పెట్టి పిలిచేవారని గుర్తు చేసారు. ఎమర్జెన్సీ సమయంలో మరియు అనేక కార్మిక ఉద్యమాలలో బొంబాయిలో చాలా ఉద్యమాలలో చాలా చురుకుగా పాల్గొనేవారని తెలియజేసారు. జార్జ్ ఫెర్నాండెజ్ అనారోగ్యంతో ఉన్నప్పుడు నేను వారిని చూడలేకపోయాను అని వాజపేయిని కూడా నేను చూడలేకపోయాను అని కన్నీటి పర్యంతమయ్యారు. జార్జ్ ఫెర్నాండెజ్ లాంటి గొప్ప నేతను కోల్పోయినందుకు సంతాపం వ్యక్తం చేస్తున్నానన్నారు.

# టోల్ గేట్ ఎత్తివేయాలని హైకోర్టు ఆదేశాలు



గాజువాక : దశాబ్దల కాలం నుండి అగనంపూడి టోల్ గేట్ కి మోక్షం, నగర పరిధిలో గల అగనంపూడి టోల్ గేట్ తీసివేయలనీ హైకోర్ట్ ఆదేశాలు , ఫిల్ వేసిన గాజువాక బార్ అసోయిషన్ హర్షం వ్యక్తం చేసారు, అలాగే గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ 2014 ఎన్నికల నేపాథ్యంలో ఇచ్చిన హమీలలో టోల్ గేట్ సమస్య కూడా ఒకటీ, అయితే అటు ప్రభుత్వం వైపు నుండి టోల్ గేట్ తరలించే దిశగా పోరాటం చేసిన పల్లా మరో వైపు నుండి బార్ అసోయిషన్ సినీయర్ అడ్వకేట్ వెన్నెల ఈశ్వర్రావుకి కి బాధ్యత ఇచ్చి రెండు వైపుల నుండి గట్టిగా పోరాటం చేసి గాజువాక ప్రజల ఏళ్ళ నాటీ సమస్యను స్వస్థి పలికారు, 4 ఏళ్ళ కృషికి ఈ రోజు ముగింపు పలికింది, నగర పరిధిలో ఉన్న ఈ టోల్ గేట్ వలన వందల సంఖ్యలో వాహనదారులు నిత్యం నరకయాతనకు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ చోరవతో కొలిక్కి రావడంతో గాజువాక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, 2014 ఎన్నికల హమీలలో బాగంగా ఎమ్మెల్యే పల్లా ఇచ్చిన అన్ని హమీలు నేరవేరడంతో గాజువాక టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,

## ఫిబ్రవరి 17, 18 న కడపలో అంగన్వాడి రాష్ట్ర మహాసభలు

### అంగన్వాడి అసోసియేషన్ (ఏఐటీయూసీ) జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణవేణి




రోలుగుంట : అంగన్వాడీల రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 17 18 తేదీల్లో కడప జిల్లాలో నిర్వహిస్తున్నామని సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే కృష్ణవేణి తెలిపారు. రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలంటూ మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఏఐటియుసి ద్వారానే అంగన్వాడీల సమస్యలు పరిష్కార మవుతాయన్నారు. కనీస వేతనం 18000, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ,పింఛను, మినీ వర్కర్లకు సమాన వేతనం, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పెంపుదల వంటి విషయాలు తీర్మానం చేస్తామన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలకు 70 సంవత్సరాలు నిండినా, నేటికీ పూర్తి స్థాయిలో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించలేకపోయారు అన్నారు. కొత్తగా ప్రారంభించిన కేంద్రాల్లో కూడా మౌలిక సదుపాయాలు కోరవడడంపై అధికారులు ప్రభుత్వం స్పందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం అప్పలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.మణి, ఎం రాజేశ్వరి, అనిత, జగత , సత్య తదితరులు అంగన్వాడీల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వాకర్స్ సహకారంతో కోరమండల్ గ్రౌండ్ మరమ్మతుకు పనులు



ములగాడ : మల్కాపురం పారిశ్రామిక ప్రాంతం 47 వ వార్డు పరిధిలోగల జీవీఎంసీ కోరమండల్ గ్రౌండ్ మరమ్మతు పనుల గురించి మంగళవారం తెదేపా వార్డు అధ్యక్షులు వంశీ కిషోర్ యాదవ్ చేతుల మీదగా భూ పూజ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా జీవీఎంసీ గ్రౌండ్ ఎటు వంటి మౌలిక సదుపాయాలు లేకుండా ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు దీనిని వాకర్స్ క్లబ్ వాళ్ళు సహాయ సహకారాలతో కొంతవరకు పనులు చేశారు ఇంకా గ్రౌండ్ అభివృద్ధి గురించి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన వెంటనే అధికారులతో చర్చించి 5 లక్షల రూపాయలు వ్యయంతో అభివృద్ధి పనులు మొదలు పెట్టమని ఆదేశించారు.

ఇలా చెప్పుకుంటూ పోతే తెలుగుదేశం పార్టీ పారిశ్రామిక ప్రాంతంలో ఎవరు చేయలేని అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే గణబాబు గారు చేశారని మళ్లీ తెలుగుదేశం పార్టీ విజయం లోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజలకు అందిస్తామని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వేములరేవల్ల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి పూడి భాస్కర్ మహేశ్. వాకర్స్ క్లబ్ అధ్యక్షులు పాండ్రంగి జయరాజు మరియు వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ స్థల పరిశీలన



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం పాఠశాలకు చేరువలో నూతనంగా నిర్మించనున్న భవనం నిర్మాణ స్థలాన్ని వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు పరిశీలించారు. రూ 60 లక్షల వ్యయంతో 3 వేల చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన భవనాన్ని నిర్మించనున్నారు. విద్యార్థులకు బహుళ ఉపయుక్తంగా నిలచే విధంగా ఈ సువిశాల భవనాన్ని నిర్మించడం జరుగుతోంది. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, పాఠశాల కరస్పాండెంట్ ఆచార్య బి.ప్రసాద రావు, చీఫ్ ఇంజనీర్ అచార్య ఎం.జి మాధవ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు బిల్లు ఇప్పించండి

అరకులోయ: నియోజక వర్గం అనంతగిరి గుమ్మ పంచాయతీ గుమ్మ గ్రామ జాగరపు లక్ష్మి అనే లబ్ధిదారికి ఇల్లు నిర్మాణం చేపట్టి నేటికి ఐదేళ్ళు కావస్తున్నా సంబంధిత అధికారులు కాని ప్రభుత్వం గాని బిల్లులు చెల్లించక పోవడంతో విలేకర్ల ముందు మంగళవారం తన గోడు వినిపించింది. బిల్లు కోసం ఆఫీసుల చుట్టు, అధికారులు చుట్టు వంద సార్లు తిరిగినా పలితం లేదని పత్రికల వారిముందు తాను ఆవేదన చెందారు.

## స్థలాన్ని సాయిబాబాగుడికే కేటాయించాలి



పరవాడ:పరవాడసర్వే నెంబర్ 1లో గల ప్రభుత్వస్థలాన్ని కోంతమందిఅక్రమదార్లు డ్రైనేజికప్పేసి కబ్జాచేయటానికి ప్రయత్నించారు. ఈవిషయంతెలిసుకున్న పరవాడ బిసికోలనీ వాసులు కబ్జాదార్లను అడ్డుకున్నారు. గతంలో ఈస్థలాన్ని సాయిబాబాఅలయమందిరానికి కేటాయించారని స్థానికబిసి కోలనీ మహిళలు తెలిపారు.అనంతరము మహిళలు తహశీల్దార్ కెవివి శివకు వినతిపత్రము అందజేసారు.


**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/పిఐ/18-19/196**

1. ఎన్‌డి(వి) వద్ద ఎమ్‌డిటి విభాగపు ఎఫ్లూమెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంటు సరఫరా, ఇన్‌స్టాలేషన్, టెస్టింగు మరియు కమీషనింగు కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: WWW.DEFPROC.GOV.IN నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 19,800/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 16 ఫిబ్రవరి 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0189/1819** **డిజిఎమ్ (ఆర్‌పి)**



**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఆర్‌టిసి/18-19/081**

1. ఎన్‌డి(వి) వద్ద ఎమ్‌ఎల్‌ఇ విభాగము కొరకు డబుల్ గిర్డర్ ఇఓటి క్రేన్లు 05 టన్నుల సామర్ధ్యపు 02 నెం.లు రూపకల్పన, ఫ్యాబ్రికేషన్, సరఫరా, ఎరక్షన్, టెస్టింగు మరియు కమీషనింగు కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 2,81,900/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. <u>**ప్రి-బిడ్డు సమావేశం:**</u> ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 31 జనవరి 19/1030 గం.లకు టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.
4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 16 ఫిబ్రవరి 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0190/1819** **డిజిఎమ్ (ఆర్‌పి)**

# విజయభాను సంపాదకీయం

## దురవస్థలో విద్యా వ్యవస్థ

ప్రథమ్ సంస్థ ఏటా వెల్లడిస్తున్న విద్యాస్థితి నివేదిక క్షేత్రస్థాయి వాస్తవాలకు నిలువుటద్దంగా నిలిచింది. గతంతో పోలిస్తే ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెరిగిన తీరు కొంతఊరట కలిగించింది. అయితే విద్యా ప్రమాణాల విషయంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నది. పదాలు, వాక్యాలు చదువగలిగే విద్యార్థుల సంఖ్య గతంలో కన్నా మరింత తగ్గిందని యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్(అసర్) వెల్లడించింది. దేశవ్యాప్తంగా 596 జిల్లాల్లోని మూడు నుంచి పదహారేండ్ల వయసున్న ఐదు లక్షలకు పైగా విద్యార్థుల పై విద్యా ప్రమాణాల విషయంలో చేసిన అధ్యయనంలో తేలిన ఈ చేదు నిజాలు మన విద్యావ్యవస్థ దురవస్థను చాటి చెబుతున్నది. 2007తో పోలిస్తే బడిలో చేరని పిల్లల సంఖ్య మూడు శాతం తగ్గింది. కానీ విద్యా ప్రమాణాల్లో మాత్రం 2.8 శాతం పడిపోవటం దిగ్భ్రాంతికరం. అసర్ అధ్యయనం ప్రకారం- ఐదవ తరగతి విద్యార్థుల్లో రెండవ తరగతి స్థాయి పాఠ్యాంశాలు చదువగలిగే విద్యార్థులు 2016లో 47.1 శాతం ఉంటే, 2018 నాటికి అది 43.6 శాతానికి పడిపోయింది. 8వ తరగతి విద్యార్థుల్లో 76.1 శాతం నుంచి 69.5 శాతానికి పడిపోవటం ఆందోళన కలిగించేదే. మెరుగైన విద్యా ప్రమాణాలకు ఉపాధ్యాయుల నియామకమే కీలకం. కానీ దేశవ్యాప్తంగా ఉన్న 13 లక్షల పాఠశాలల్లో 10.3 లక్షల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే లోపం ఎక్కడ ఉన్నదో తెలుస్తున్నది. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, వారి పని విధానం కారణంగానే పల్లె నుంచి పట్టణాల దాకా ప్రాథమిక స్థాయిలో పిల్లల చదువుల కోసం తల్లిదండ్రుల ప్రైవేట్ బాట పడుతున్నారు. తాజా అసర్ అధ్యయనం ప్రకారం ప్రైవేట్ స్కూళ్లలో కన్నా ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులు చదువులో మెరుగైన స్థితిలో ఉండటం గమనార్హం. అసర్ రిపోర్టు వెలువడిన రెండు మూడు రోజులు దేశవ్యాప్తంగా చదువుల స్థితిగతులపై చర్చ జరుగటం, ఆ తర్వాత ఆ విషయాన్ని మర్చిపోవటం పరిపాటి అయ్యింది. గత కొన్నేండ్లుగా ప్రథమ్ స్వచ్ఛంద సంస్థ ఏటా పాఠశాల విద్యపై అధ్యయన రిపోర్టును వెలువరిస్తూ విద్యా ప్రమాణాల్లో ఉన్న దీన స్థితిని చెబుతూనే ఉన్నది. ఏడెనిమిది తరగతుల విద్యార్థులు సైతం కనీస కూడికలు, తీసివేత లెక్కలు చేయలేని దుస్థితిని చెబుతూనే ఉన్నది. అక్షరాలను గుర్తించి చదువలేని స్థితిని చూపు తూ మన చదువుల దీన హీన స్థితిని గురించి హెచ్చరిస్తూనే ఉన్నది. అయినా విద్యాప్రమాణా ల్లో గుణాత్మక మార్పుల్లో అడుగు ముందుకు పడటం లేదు. మరోవైపు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేకపోవటం, ఉపాధ్యాయుల కొరత తదితర అంశాల నెపంతో అసలు సమస్యను దాటవేసే ధోరణి సాగిపోతున్నది. మన దేశీయ సంప్రదాయ విద్యా క్రమాన్ని, ప్రైవేట్ విద్యాసంస్థల తీరుతెన్నులను చూస్తే, విద్యాప్రమాణాలకు మౌలిక వసతులు, సమస్యలు అసలు అవరోధాలే కావని తేటతెల్లమవుతుంది. విద్యా విషయ సమస్య అంతా చదువులు చెప్పే బోధకుల్లోని నిబద్ధతలో ఉన్నది. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లటానికి ఉపాధ్యాయుల తీరు తెన్నులే కారణమని అనేక అధ్యయనాలు చెప్పాయి. పనిచేసే చోటనే ఉండకపోవటం, తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపటం లాంటి చర్యలతో ప్రజలకు ప్రభుత్వ బడులపై పూర్తిగా విశ్వాసం సన్నగిల్లింది. తాజా నివేదికలో ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాల్లోనే కన్నా ప్రభుత్వ బడుల్లోనే విద్యాప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని తేలింది. అందరికీ విద్య లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెట్టాయి. ప్రత్యేక కార్యాచరణలతో విద్యావ్యాప్తికి కృషిచేస్తున్నాయి. అయితే ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందాలంటే పేద, ధనిక తేడా లేకుండా అందరికీ ఒకే బడి విధానం అవసరమని కొఠారీ కమిషన్ సూచించింది. కామన్ స్కూల్ విధానంతోనే విద్యాప్రమాణాల్లో విప్లవాత్మక మార్పులకు అవకాశముంటుందని విద్యావేత్తలు ఎప్పటి నుంచో చెబుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోంచే అలహాబాద్ హైకోర్టు నిర్దేశాలు గమనించదగ్గవి. ప్రభుత్వ ఖజానా నుంచి ఆర్థిక ప్రయోజనాలు పొందే ప్రతి ఒక్కరూ అధికారులైనా, ప్రజాప్రతినిధులైనా తమ పిల్లల్ని తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి. అందుకు విరుద్ధంగా వ్యవహరించేవారు ప్రైవేట్ పాఠశాలలకు ఫీజుల రూపంలో ఎంత మొత్తం చెల్లిస్తారో, అంతే మొత్తాన్ని ప్రభుత్వానికి జమ చేయాలి. ఆ మొత్తాన్ని ప్రభుత్వ బడుల్లో చేరిన పిల్లల మౌలిక అవసరాల కల్పనకు ఖర్చు చేయాలని అలహాబాద్ హైకో ర్టు సూచించటం గమనించదగ్గది. సరిగ్గా ఈ స్ఫూర్తికి అనుగుణంగానే తెలంగాణ ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్యతో పాటు, సంక్షేమ హాస్టళ్లన్నింటిలో మెరుగైన పౌష్టికాహారం అందిస్తున్నది.

## ముఖ్యమంత్రి పేదల పక్షపాతి రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి

శ్రీకాకుళం : పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి కిమిడి కళావెంకట రావు అన్నారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి మంగళ వారం పాల్గొన్నారు. ఎచ్చెర్ల మండలంలో ఎస్.ఎం.పురం పంచాయతీ లింగాలపేటలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న పాఠశాల భవనానికి శంకుస్థాపన, రూ. 35 లక్షల ఎస్.సి ఉప ప్రణాళిక నిధులతో నిర్మించిన తాగు నీటి పథకం ప్రారంభోత్సవం, ఎచ్చెర్ల పోలీసు క్వార్టర్లలో రూ.20 లక్షల జిల్లా మినరల్ ఫండ్ తో నిర్మించిన తాగు నీటి పథకం ప్రారంభోత్సవం, రూ.10 లక్షల నిధులతో నిర్మించే సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలోను, ఎస్.ఎం.పురం గ్రామంలో గురుకులం పాఠశాల భవనం, ప్రహరీ గోడల నిర్మాణాలను ప్రారంభించారు. ఎస్.ఎం.పురం గ్రామంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అభివృద్ధికి చిహ్నమన్నారు. అపార అనుభవంతో రాష్ట్రంలో ఏ కష్టాలు లేకుండా చక్కని అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల నుంచే వృద్ధాప్య, వితంతు తదితర పించన్లను రెట్టింపు చేసారని చెప్పారు. ప్రస్తుతం వెయ్యి రూపాయిలుగా ఉన్న పెన్షన్లు రూ.2 వేలు. రూ.1500 గా ఉన్న పెన్షన్లు రూ.3 వేలు చేశారని, 54.61 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని చెప్పారు.

వివిధ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు రివైజ్డ్ పే స్కేలు 2015 ప్రకారం మినిమం టైమ్ స్కేలు ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమలు చేయాలని మంత్రిమండలి నిర్ణయించిందని పేర్కొన్నారు.

## విజయసాయిరెడ్డికి స్వాగతం పలికిన కె కె రాజు



విశాఖపట్నం : రాజ్యసభ సభ్యులు, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ సాయిరెడ్డి మంగళవారం నగరానికి వచ్చారు.

ఈ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు విశాఖ విమానాశ్రయంకు వెళ్లి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కె.కె రాజు తో పాటు ఉత్తర నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



*జనసేన విశాఖ ఉత్తర నియోజకవర్గనాయకురాలు, పసుపులేటి .ఉషాకిరణ్ ఆధ్వర్యంలోఈరోజు ఉదయం, 34 వ వార్డు ,నరసింహానగర్ రైతు బజారు లో జనబాట కార్యక్రమం నిర్వహించారు .రైతుబజార్ లో వినియోగదార్లకు రైతులకు జనసేనపార్టీ ఎన్నికల గుర్తు గాజుగ్లాస్ ని పరిచయం చేస్తూ అందరికి గాజుగ్లాసు లో టి పంపిణి చెసారు. ఈసందర్భంగా ఉషాకిరణ్ మాట్లడుతూ ప్రజలందరూ జనసేనపార్టీ పట్ల ఉత్సాహం చూపిస్తున్నారని ఖచ్చితంగా పవన్ కళ్యాణ్ గారిని ఆదరిస్తారని తెలిపారు .ఈకార్యక్రమంలో గోపికళ్యాణం, కాజాసత్యనారాయణ విఠల్, రంగరావు , తేజ భాస్కర్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.*



*ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన గొండు సీతారాం ను సత్కరించిన జి.వి.ఎం.సి.స్టాఫ్వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సభ్యులు.*

## కవి సమయం

### తల్లి దండ్రులు

కనిపించని దైవానికి ప్రతిరూపం కనిపించే తల్లి దండ్రులు
ఈ ధరణిపై నడయాడే ప్రత్యక్ష దైవాలు
సర్వస్వం త్యాగం చేసి తమకున్నదంతా ధారపోసి
రక్త మాంసాలను స్వేదంగా మార్చి
పిల్లల అభ్యునతికీ కృషి సల్పి
జీవన పర్యంతరం త్యాగం చేసి
ప్రతిఫలమేమీ ఆశించని భగవస్వరూపులు
కలికాలం జాడ్యం వలన తల్లిదండ్రుల
కష్టాలను, త్యాగాలను గుర్తుంచుకొని
కృతజ్ఞతాభావం వుంచుకోవడం అటుంచి
కూరలో కరివేపాకు వలే
అవసరం తీరాక, రెక్కలొచ్చి ఎగిరిపోయాక
తోడూ నీడగా వుండడం మానేసి
వారి ఖర్మాన వారిని వదిలేయడం
ఎంతటి దౌర్భాగ్యం, అమానుషం
స్వార్ధానికి, లోభానికి పరాకాష్ట
ధర్మ విరుద్ధం, అధర్మ వర్తనం
అధ: పాతాళానికి జీవితం కుంగిపోవడం
రౌద్రవాది నరక కూపాల ప్రాప్తం

కవిత రచన :
సి.ప్రతాప్
సెల్‌నెం: 90636 22665

## పంచాంగం

మాసం : పుష్య; తిథి : దశమి రా.7.13; అనూరాధ రా.8.19; రా.వ.2.07ల 3.47, | బుధవారం 30 -01 -2019

**మేషం** : చిరు వ్యాపారులకు చికాకులు తప్పవు. బంధు మిత్రలాభం, సంతానంలో సఖ్యత, నూతన పరిచయాలు పెరుగును. బంధువుల మధ్య సయోధ్య నెలకొంటుంది.కొత్త సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. మెళుకువ వహించండి. మీ మాటకు సంఘంలోనూ, కుటుంబములోనూ ఆమోదం లభిస్తుంది. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. **వృషభం** : పనులు సక్రమంగా పూర్తికావు. పెండింగు వ్యవహారాలు పూర్తి అగును. విలువైన వస్తువులు పోగొట్టుకుంటారు. బ్యాంకు వ్యవహారాలు, ప్రయాణాల్లో మెలకువ వహించండి. **మిథునం** :వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. ఏ విషయంలోను ఇతరులపై ఆధారపడక స్వయంకృషినే నమ్ముకోవడం మంచిది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బ్యాంకు వ్యవహారాలలో పరిచయం లేని వ్యక్తులతో మితంగా సంభాషించండి. **కర్కాటకం** : ఉద్యోగులకు ఉన్నత స్థితి పొందుతారు. లాభం కలుగును. దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు పోకుండా ఏకాగ్రతతో పని చేయవలసి ఉంటుంది. స్త్రీలకు ముఖ్యుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు. **సింహం** : ఆదాయం సమృద్ధిగా వుండును. యశోభూషణ ప్రాప్తి, అధికార లాభం కలుగును. మీ సంతానం పరీక్షల పట్ల శ్రద్ధ వహిస్తారు. ఆడిటర్లకు ఒత్తిడి, కాంట్రాక్టర్లకు లాభదాయకం. ఏ విషయంలోను నిరుత్సాహం చెందక అంతా మంచికేనని సర్దుకుపోవటం శ్రేయస్కరం. ఎల్.ఐ.సి పోస్టల్ ఏజెంట్లకు ఒత్తిడి, స్పెక్యులేషన్ రంగాల వారికి చికాకులు తప్పవు. **కన్య** : దూర ప్రయాణములు చేస్తారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. స్త్రీలతో సంభాషించునపుడు సంయ మనం పాటించండి. విద్యార్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు ఏకాగ్రత ముఖ్యం. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలు తలకిందులవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు **తుల** : ఏ రంగమందు ఉన్నవారికైనా బాగుంటుంది. ఖర్చులు అధికం. కాంట్రాక్టర్లకు రావలసిన ధనం అందడంతో నిర్మాణ పనులు వేగవంతమవుతాయి. ఎదుటివారితో ఎలా మాట్లాడినా తప్పుగానే భావిస్తారు. దైవ, పుణ్య కార్యాక్రమాల పట్ల చురుకుగా పాల్గొంటారు. **వృశ్చికం** : ఎదుటివారి విషయాలలో జోక్యం చేసుకోవటం వల్ల మాటపడక తప్పదు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు. పచారీ, ఫ్యాన్సీ, హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్ పనివారలకు పురోభివృద్ధి. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళకు లొంగకుండా స్థిరచిత్తంతో వ్యవహరించవలసి ఉంటుంది. **ధనుస్సు** : కొంతమంది మీ నుండి ధనసహాయం ఆశించవచ్చు. వైద్యులకు చురుకు ధనం, ఆడిటర్లకు ఒత్తిడి, లాయర్లకు కలిసివచ్చే కాలం. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేస్తారు. **మకరం** : ఉపాధ్యాయులకు ఒత్తిడి, అక్కౌంట్స్ రంగాల వారికి పనిభారం తప్పవు. స్త్రీలకు శ్రమాధిక్యత, మానసికాందోళనల వల్ల ఆరోగ్యము మందగిస్తుంది. చిన్నతరహా, కుటీర పరిశ్రమల వారికి ప్రోత్సాహకరం. బంధువుల రాకపోకలు అధికమవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు. **కుంభం** : ఉద్యోగస్తుల తొందరపాటు చర్యలు, నిర్లక్ష్యం వల్ల కొత్త సమస్యలెదుర్కోవలసి వస్తుంది. పత్రిక రంగాల్లో వారు, రచయితలు ఆశించే మర్పులకోసం కొంత కాలం వేచియుండక తప్పదు. **మీనం** : **ఆర్థిక** లావాదేవీలు బాగుండును. విద్యార్థులకు పోటీ పరీక్షల ఏకాగ్రత, సమయపాలన అవసరం. ఖాదీ, పట్టు, చేనేత, కలంకారీ వస్త్ర వ్యాపారులకు ఆటుపోట్లు తప్పవు. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం.

# గౌతమ బుద్ధుని చరిత్ర



క్రీస్తు పూర్వం 2556 సం॥లో శాక్య వంశం నందు శుద్ధోదన, మహా మాయ పుణ్య దంపతులకు సిద్ధార్థుడు జన్మించినాడు. తన 29వ ఏట శాక్యరాజ్యానికి, కొలియ రాజ్యానికి మధ్య జలాల పంపకాలలో ఘర్షణ తలెత్తి యుద్ధంగా మారినప్పుడు ఆ యుద్ధాన్ని వ్యతిరేకించిన కారణంగా రాజ్యాన్ని, భార్య బిడ్డలని వదిలి వైశాఖి పౌర్ణమినాడు మహాభి నిష్క్రమణ చేయడం జరిగింది. మానవాళికి అసలు దుఃఖం ఎందుకు వస్తుంది.

అని శోధించే భాగంలో అనేక గురువలని కలిసినా సమాధానం లభించక స్వయంగా తెలిసికొనుటకు బుద్ధగయ(పాట్నా) నందు 49రోజులు తనలో తాను శోధించుకుని (ధ్యానం ద్వారా) ప్రకృతి ధర్మాన్ని (అనిత్యత) పనులకు మూలమైన మనసుని ఆవిష్కరించడం జరిగింది.

అదేవిధంగా వైశాఖ పౌర్ణమి రోజున జ్ఞానోదయమైన సిద్ధార్ధుడు బుద్ధుడైనాడు.

దుఃఖానికి కారణం మితిమీరిన చెడు కోరికలు, అత్యాశ, కోపం, ద్వేషం, చెడు వ్యామోహం (ప్రియులతో వియోగం, అప్రియులతో సహవాసం, పేదరికం, అసంతృప్తి, విచారాలు, నిరాశ మొ॥నవి) అని పేర్కొన్నారు.

ఆ కాలంలో దేవుడు, ఆత్మ, స్వర్గం, నరకం, యజ్ఞాలు, జంతుబలులు, మూఢనమ్మకాలు, కర్మకాండలు, పిండదానాలు, కులాల బానిసత్వంతో అంతటా అజ్ఞానంతో కూడిన అంధకారం ఆవరించి ఉన్నది.

మనిషి ఆత్మ, పరమాత్మలను నమ్మడానికి కారణం తనలోని చెడు కోరకలను సమర్ధించుకోవడానికి వీటిన్నంటినీ రూపుమాపి గౌతమబుద్ధుడు తన ధర్మంలో మనిషి, మనసు, నీతి, సమత, స్వేచ్ఛ, సోదరభావం, ప్రజ్ఞ, కరుణ, శీలం, మైత్రి, స్వచ్ఛత, ప్రతీది అశాశ్వతం, ధనాపేక్ష లేకుండా కార్యాకారణ సిద్ధాంతం, నిర్మాణంతో విశ్వాన్ని వెలుగుతో నింపడం జరిగింది.

అనగా ఇంద్రియాలను అదుపుచేసి తన మనసుని జయించినప్పుడే అతను ప్రపంచ విజేత అని చెప్పడం జరిగింది.

ప్రతి మనిషికి కోపం, ద్వేషం, చెడు వ్యామోహాలను జయించినప్పుడే ముక్తి అని ఆ మార్గాన్ని అష్టాంగమార్గం (లేదా)

## సంకీర్తన

మధ్యమ మార్గం అంటారు.

అందులో 1)సరైన చూపు 2)సరైన ఆశయం 3)సరైన చర్యలు 4)సరైన వాక్కు 5)సరైన సంపాద 6)సరైన కృషి 7)సరైన ధ్యానం (కుశల బుద్ధి)లను పొందుపరచడం జరిగింది. పై వాటిని ఆచరిస్తే మనిషిలో చెడు కోరికలు, కోపం, ద్వేషం, వ్యామోహం తొలగిపోతాయి.

అదేవిధంగా మోక్షానికి శరీరాన్ని ఉపవాసాలతో పీడించడం, విపరీత సుఖభోగాలు అనుభవించడం తప్పు అని మనసులోని భ్రమలను తొలగించి తనను తాను అదుపుచేయడం ద్వారానే ప్రతి మనిషికి శాంతి, వాస్తవ దృష్టి ముక్తి, జ్ఞానాన్ని పొందినప్పుడు నిర్మాణ మార్గం లభిస్తుంది. ఈ విధంగా మనిషికి, వ్యవస్థకి వ్యక్తి సుఖం, సమిష్టి సుఖం లభింపచేసేదే అసలైన ధర్మం ని మనకు గౌతమబుద్ధుడు వివరించడం జరిగింది.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2560004

## ముతేంగిపుట్టులో
# గడప గడపకి కాంగ్రెస్



అరకులోయ : అరకులోయ నియోజక వర్గం హుకుంపేట మండలం ముతేంగిపుట్టు గ్రామంలో అరకులోయ నియోజక వర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాచిపెంట శాంతకుమారి ఆధ్వ ర్యంలో గడప గడపకి కాంగ్రెస్ పార్టీ గురించి ప్రచారం చెయ్యడం జరిగింది. అలాగే ఆమె ఈ సందర్భంగా కొంతమంది అనగా కుడా సుధాకర్, కుడా సూర్యతో 50 మంది సభ్యుల్ని కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.బి సావిత్రి జి.సూరయ్య జె.అప్పారావు కొర్రా.రాజేష్ నరాజీ.గోవింద రావు కె.సరస్వతి హుకుంపేట మండల్ ప్రెసిడెంట్ మంగళవారం నాడు పాల్గొనడం జరిగింది.

# చంద్రబాబు దళిత పక్షపాతి

విశాఖపట్నం : ప్ర త్యేక కార్పొరేషన్ ద్వారా దళి తులకు 3 వేల కోట్ల రూపాయ లు అందించిన ఘనత ఏపీ సీఎం చంద్రబాబుకు దక్కిందని గ్రంథాలయం మాజీ చైర్మన్ తోట నగేష్ అన్నారు. విశాఖలో మీడియాతో మాట్లాడుతూ దామోదర సంజీవయ్య లాంటి నేతలు చెయ్యలేని అభివృద్ధి చంద్రబాబు చేసా రన్నారు. కాపు ఉద్యమ నేత ముద్రగడ చేస్తున్న ఉద్యమం దళితులను పక్క తోవ పట్టిస్తున్నారన్నారు. కేంద్రం ఇచ్చిన 10 శాతం రిజర్వేషన్లో 5 శాతం కాపులకు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. కాపులకు ఉపాధికి అవకాశాలను మెరుగు చేసే విధంగా అవకాశాన్ని అందిం చారని చెప్పారు. 5 శాతం రిజర్వేషన్ అంశాన్ని కేబినెట్లో ఆమోదించారని, జరిగే అసెంబ్లీ సమావే శంలో చర్చింస్తారని చెప్పారు. చంద్రబాబు పాదయాత్ర సమ యం లో పిఠాపురంలో ఇచ్చిన హామీని అమలు చేసే విధంగా మంజునాథ్ కమిషన్ వేశారని చెప్పారు. ముద్రగడ పద్మనాభం పిలుపు అమాయకులను పక్క తోవ పట్టిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ముద్రగడ ఆలోచిం చాలని అన్నారు.

# రోష్టర్ పెట్టండి బాబు...
## చిన్నపత్రికల చింతలు



విజయనగరం: జిల్లాలో నానాటికీ చిన్నపత్రికలను అధికారులే ఒకవైపు మరుగున పడేస్తున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి నిత్యం ప్రభుత్వ, ప్రజాప్రతినిధుల వార్తలను, ప్రత్యేక కథనాలను ప్రముఖంగా ప్రచురిస్తున్నా, వారి అవసరం కేవలం పత్రికా సమావేశాలకే పరిమితం...అన్నట్టు చూస్తున్నారు. ఏకార్యక్రమం జరిగినా సమాచార శాఖ నుంచి వచ్చే ప్రతీ వార్తా కవర్ చేస్తున్నారు. అయినా అవి కటింగ్‌లు పెట్టి మెప్పుపొందుతారే కానీ, ఆయా పత్రికల మనుగడ కోసం కించిత్ ఆలోచించటం లేదు. గతంలో కొంతలో కొంతైనా వాటిని పట్టించుకునేవారు. కానీ, ఇటీవల వాటి ఊసే ఎత్తడం లేదు. డిఏవిపి, రేట్ కార్డు ఉండి, కేంద్రప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ అనుమతులతో నిత్యం క్రమం తప్పకుండా ప్రచరిస్తున్న పత్రికలను పరిగణలోకి తీసుకోవలసిన అవసరాన్ని పక్కకు నెట్టేస్తున్నారు. కనీసం ఒక టెండరు నోటీసుకానీ, ప్రభుత్వ అభివృద్ధి పతకాల ప్రకటనలు కానీ, ఇవ్వడానికి మనసు ఒప్పదు. ఎంతసేపు ఒకటో..రెండో పెద్దపత్రికలను ప్రసన్నం చేసుకుంటే చాలు అన్నట్టు సవతితల్లి ప్రేమ చూపెడుతున్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలపై అధికారుల విధివిధానాలు ఏమిటో అర్థం కాని బేతాళ ప్రశ్నలా వుంది. కనీసం రోష్టర్ పద్ధతిలోనైనా ప్రకటనలు జారీ చేసి వాటిని కాపాడుకోవలసిన అవసరముందని ఇప్పటికైనా గ్రహించాలి. ఈ విషయమై జిల్లా యన్త్రాంగం చొరవతీసుకోవాలని సోమవారం చిన్న, మధ్య తరగతికి చెందిన పత్రికల సంఘం వినతిపత్రాన్ని కూడా ఇచ్చింది. అధికారులు వారి పనితీసును ప్రశ్నించుకుని త్వరలో జరగనున్న సంగీత కళాశాల శత జయంతి ఉత్సవాల్లో పెద్ద పత్రికలతో పాటు చిన్న, మధ్య తరగతి పత్రికలకు ప్రకటనలు జారీ చేయాలని కోరుతున్నారు.

## బాదం వినియోగంతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు
### పౌష్టికాహార నిపుణులు అంజలి దాంగే

విశాఖపట్నం: బాదంపప్పు వినియోగంతో పూర్తి ఆరోగ్యాన్ని పొందవచ్చని పౌష్టికాహార నిపుణురాలు అంజలి దాంగే అన్నారు. మంగళవారం ప్రముఖ హోటల్‌లో నిర్వహించిన వినూత్న వంటకాలు కార్యక్రమంలో నగరానికి చెందిన గృహిణులు అర్చన, సృజన, సుష్మలు బాదంపప్పుతో ప్రధాన పదార్థంగా తయారుచేసిన వంటకాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అంజలి థాంగే మాట్లాడుతూ ఆరోగ్యకరమయిన ఆహారంలో తప్పనిసరిగా బాదంను చేర్చాలని సూచించారు. ఎల్డి ఎల్ కొలెస్ట్రాల్‌ను తగ్గించి హృదయానికి నష్టం కలిగించే వాపు స్థాయిని తగ్గించడానికి బాదం సహాయపడుతుందని పేర్కొన్నారు. ఆహారంలో బాదం తీసుకోవడం చాలా మంచిదని తెలిపారు.

## జార్జ్ ఫెర్నాండెజ్ అకాల మరణానికి
# బీజేపీ నగర నాయకుల నివాళులు

విశాఖపట్నం : జార్జ్ ఫెర్నాండెజ్ అకాల మరణానికి భారతీయ జనతా పార్టీ నగర నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పూర్వ అధ్యక్షులు చలపతిరావు మాట్లాడుతూ జార్జ్ ఫెర్నాండెజ్ అకాల మరణం భారతీయ జనతా పార్టీకి తీరని లోటు అని అన్నారు. జార్జ్ ఫెర్నాండెజ్ నాతో చాల సన్నిహితంగా ఉండేవారని, ఆయన చాల నిరాడంబరంగా ఉండేవారని, ఆయన జీవన విధానాన్ని చూసి నేను ఆశ్చర్యపోయేవాణ్ణి అన్నారు. ఆయన విశాఖపట్నానికి బిహెచ్‌పీవీ విషయంలో చాలా పెద్ద సహాయం చేశారని, 14 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి 450 మంది బిహెచ్‌పీవీ ఒప్పంద కార్మికులను పర్మనెంట్ ఉద్యోగులుగా మార్చేందుకు గవర్నమెంట్ వారిని ఒప్పించి, యాజమాన్యాన్ని ఒప్పించి రెగ్యులర్ ఉద్యోగులుగా మార్చే విధంగా కృషి చేశారని, ఆయనకు బిహెచ్‌పీవీ కార్మికులు ఎంతో రుణపడి ఉంటారని తెలిపారు.వాజ్ పేయీ హయాంలో రక్షణ మంత్రిగా పనిచేశారని అన్నారు. అప్పట్లో నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు జార్జ్ ఫెర్నాండెజ్ కలిసేవాణ్ని అని, ఆయన నన్ను ఎంతో ఆప్యాయంగా పేరు పెట్టి పిలిచేవారని గుర్తు చేశారు.

ఎమర్జెన్సీ సమయంలో మరియు అనేక కార్మిక ఉద్య మాలలో బొంబాయిలో చాలా ఉద్యమాలలో చాలా చురుకుగా పాల్గొనే వారని తెలియజేశారు. జార్జ్ ఫెర్నాండెజ్ అనారోగ్యంతో ఉన్నప్పుడు నేను వారిని చూడలేకపోయాను అని వాజ పేయిని కూడా నేను చూడలేకపోయాను అని కన్నీటి పర్యంత మయ్యారు. జార్జ్ ఫెర్నాండెజ్ లాంటి గొప్ప నేతను కోల్పోయి నందుకు సంతా పం వ్యక్తం చేస్తున్నాను అన్నారు.

## వచ్చేనెల 6న జరగబోవు నిరవధిక సమ్మెకు సంఘీభావంగా
# నేడు 'ఛలో ఆర్‌ఎం ఆఫీస్' నిరాహారదీక్ష

విశాఖపట్నం : ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ఫిబ్రవరి 6న జరగబోవు సమ్మెకు సంఘీభావంగా మద్దిలపాలెం సిటీ డిపో ఆవరణలో సామూహిక రిలే నిరాహారదీక్ష శిబిరం ఏర్పాటుజేయడమైనది. ఈ సామూహిక నిరాహారదీక్షలో ఆర్.శ్రీను, టి.యర్రయ్య, వి.ఎస్.చలం, సిహెచ్.ఎస్.బాబు, వి.దేముడు, జి.గోవింద, ఎస్.కె.రజాంభి, భారతి మరియు డిపో కార్మికులు పాల్గొన్నారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన జెఏసి నాయకులు సురేష్‌నాయుడు, నారాయణ, ఎంఎస్.రావు, జె.ఎం.నాయుడు, టి.ఎస్.రావు ఈ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర జెఏసీ కమిటీ యిచ్చిన డిమాండ్లు తక్షణం పరిష్కరించాలని లేని ఎడల ఫిబ్రవరి 6న జరగబోవు సమ్మెకు సన్నద్ధంగా వుండాలని శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అదీకాకుండా నేడు 'ఛలో ఆర్‌ఎం ఆఫీస్'కు అధిక సంఖ్యలో కార్మికులందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఈ శిబిరం డిపో ప్రెసిడెంట్ ఎస్‌కెవిఎ రావు, డిపో కార్యదర్శి ఎంవిఎస్.రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది.

**డిమాండ్లు** : సంస్థ పరిరక్షణ మెరుగైన వేతనాల సవరణ కోసం, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయుట కొరకు, ప్రజలకను కూలంగా బస్సుల సంఖ్య పెంచాలి, డీజిల్‌పై పెరుగుతున్న భారాన్ని ప్రభుత్వమే భరించాలి, సిబ్బంది కుదింపు చర్యలు విడనాడాలి, ఆర్టీసీ కార్మికులకు మెరుగైన పెన్షన్ సదుపాయం కల్పించాలి, పెండింగ్‌లో వున్న వేతన బకాయిలు విడుదల చేయాలి.

# సాంకేతికలో స్వచ్ఛ సర్వేక్షన్



మధురవాడ : విశాఖ జీవీఎంసీ వారి సౌజన్యంతో సాంకేతిక ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం స్వచ్ సర్వేక్షన్ 2019 సిటిజెన్ ఫీడ్ బ్యాక్ కార్యక్రమమును నిర్వహించారు, కార్యక్రమంలో జీవీఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ హేమంత్ కుమార్ విద్యార్థులకు సిటిజెన్ ఫీడ్ బ్యాక్ ప్రాముఖ్యతను వివరించారు. ఆన్ లైన్ లేక ఫోన్ ద్వారా విశాఖపట్నం ప్రజలందరూ ఈ ఏడూ ప్రశ్నల సర్వేలో పాల్గొని సమాధానాలు ఇవ్వాలని జీవీఎంసీ అడిషనల్ కమీషనర్ జి.వి.వి. ఎస్.ఎన్.మూర్తి తెలి పారు. స్వచ్ సర్వేక్షన్ బ్రాండ్ అంబాసిడర్ సెంటురియాన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ...

ప్రస్తుతం 7వ స్థానంలో ఉన్న మన విశాఖ నగరం మొదటి స్థానానికి తీసుకెళ్లే క్రమంలో స్వచ్ఛతా పాటించాలని హితవు పలికారు. ఈ కార్యక్రంలో ప్రొఫెసర్ వి.బాల మోహన్ దాస్, స్వచ్ సర్వేక్షన్ బ్రాండ్ అంబాసిడర్ డాక్టర్ ఎస్.షిరిన్ రెహమాన్ ఆళ్వార్ దాస్ గ్రూప్ డైరెక్టర్ కే.ఎస్.పి.రావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మధు బాట్, వివిధ విభాధిపతులు, వివిధ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



**సీఎంఆర్ ట్రోఫీ పేరుతో నిర్వహించిన టెన్నిస్ పోటీలో నగరానికి చెందిన ఆశీష్ విజేతగా నిలిచాడు. త్రీటౌన్ దరి టెన్నిస్ కోర్టులో మంగళవారం సాయంత్రం ఆశీష్‌ను ఘనంగా అభినందించారు. అండర్-14 స్థాయిలో నిర్వహించిన టెన్నిస్ పోటీలో ఆశీష్ ట్రోఫీని సాధించడంతో చీఫ్ కోచ్ శివ, కోచ్ మధు, ఉదయ్, మాకిన ప్రసాద్‌లు పుష్పగుచ్ఛంతో అభినందించారు.**

## కళాకారులు లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వండి

విజయనగరం: వృద్ధ కళాకారుల పింఛను పొందుతున్న వారు 2019 సంవత్సరంలో జీవించి ఉన్నట్టు గెజిటెడ్ అధికారి సంతకం చేయించి ధృవపత్రం సమర్పించాలని సమాచార పౌరసంబంధాల శాఖ సహాయ సంచాలకులు డి.నాగార్జున తెలిపారు. దానితో పాటు ఆధార్, బ్యాంకు పుస్తకం మొదటిపేజీ నకలు జతపర్చి సహాయ సంచాలకులు, సమాచార పౌరసంబంధాల శాఖ సహాయ సంచాలకులు డి.నాగార్జున వారికి నేరుగా కానీ, లేదా పోస్టల్ ద్వారా గాని, కార్యాలయానికి గాని అందజేయాలని పేర్కొన్నారు.

## మోసపూరిత వాగ్ధానాలు నమ్మవద్దు : కె.కె.రాజు



విశాఖపట్నం : 34వ వార్డు అక్కయ్యపాలె, నరసింహనగర్‌లో వార్డు అధ్యక్షులు పైడి.రమణ ఆధ్వర్యంలో 184,185, బూత్‌లలో నిన్ను నమ్మం బాబు మరియు రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ మోసపూరిత వాగ్దా నాలు చేస్తున్న ఈ చంద్రబాబు ని నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో 34వ వార్డు అధ్యక్షులు పైడి రమణ, హరిపట్నాయక్, ఆదిలక్ష్మి, సన్ని, నారాయణ రావు, బాబురావు,కూర్మ రావు, రమణ మూర్తి, శ్రీనివాస్, రమణ, లక్ష్మణ రావు,దుర్గ, టి.ప్రసాద్, గణపతి, నాయుడు, కిరణ్ రాజు, తుళ్ళి చంద్ర శేఖర్,ఆళ్ళ.శివ గణేష్,పి.మధు లత నాయుడు,సాడి.పద్మా రెడ్డి, గుజ్జు వెంకటరెడ్డి, బొడ్డేటి నాగు,సారిపల్లి గోవింద్, కట్టుమూరిసతీష్ సి హెచ్.ఈశ్వర రావు, దుప్పల పూడి.శ్రీనివాస్, కె.పి.రత్నాకర్,బి.వై.రావు, నంభాళ్ళ.ఈశ్వరరావు, కె.చిన్నా, బి.గోవింద్, యస్.ఎ.స్వామి,పద్మ శేఖర్, బాబ్ జాన్,జి.కృపా, పి.పద్మ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు బిల్లు ఇప్పించండి



అరకులోయ : అరకు నియోజక వర్గం అనంతగిరి గుమ్మ పంచాయతీ గుమ్మ గ్రామ జాగరపు లక్ష్మి అనే లబ్ధి దారికి ఇల్లు నిర్మాణం చేపట్టి నేటికి ఐదేళ్ళు కావస్తున్నా సంబందిత అధి కారులు కాని ప్రభుత్వం బిల్లు చెల్లిం చక పోవడంతో విలేకర్ల ముందు మంగళవారం నాడు గోడు వినిపిం చింది. బిల్లు కోసం ఆఫీసుల చుట్టు అధికారులు చుట్టు వంద సార్లు తిరిగిన పలితం లేదని పత్రికల వారిముందు ఆవేదన చెందారు.

# ప్రజాదర్బార్‌కు విశేష స్పందన
## ప్రజల సమస్యలను.. వెంటనే పరిష్కరిస్తున్నాం
## అభివృద్ధి పనులు.. వేగంగా పూర్తి చేస్తున్నాం
## ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : విశాఖదక్షిణం, 15, 31,44వ వార్డులకు చెందిన ప్రజలసమస్యలు పరిష్క రించడం కోసం..దొండపర్తి, పరదేశమ్మ గుడి వద్ద ఈ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. దీనికి ప్రజలనుంచి విశేషస్పందన వచ్చింది. పెద్దసంఖ్యలో.. ప్రజలు ప్రజాదర్బార్కువచ్చి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు సమస్యలు తెలియజేశారు. ప్రజలసమస్యలను ఆయన ఓపిగ్గాఅడిగి తెలుసుకున్నారు. పరిష్క రిస్తామని వారికి హామీ ఇచ్చారు. ప్రజలతెలిపిన సమస్యలను వెంట నే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రజాదర్బార్ కు ప్రజలనుంచి విశేష ఆధరణ వస్తోందన్నారు. ప్రజలసమస్యలను వెంటనే పరిష్కరిస్తుండడంతో ప్రజాదర్బారు ప్రజలు విశేషంగా విశ్వసిస్తున్నారని వివరించారు. ప్రజల సమస్యలు పరిష్క రించడానికే అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించి వారి మన్ననలు పొందుతున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో అధికారులతో పాటూ.. అల్లూరి సత్యనారాయణరెడ్డి, నున్ననాగేంద్ర, ఇరోతీ చినకుమార్, లక్ష్మీశివ ప్రసాద్, రమేష్ రాంకుమార్, వెంక టేశ్వరెడ్డి, రాజు, గుంపిన అప్పలరాజు, చింతకాయల వాసు, గుంపిన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# 10 శాతం రిజర్వేషన్లు అవసరం



కర్నూలు : దివ్యాంగులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని దివ్యాంగుల హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ డిమాండ్ చేశారు. నగరంలోని అంబేడ్కర్ భవన్‌లో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పింఛనును రెట్టింపు చేసి భరోసా ఇచ్చిందని, ఇంట్లో ఎంతమంది దివ్యాంగులున్నా అందరికీ పింఛన్లు ఇవ్వాలన్నారు. 2016 దివ్యాం గుల చట్టాన్ని అమలు చేయాలని, ప్రత్యేకంగా దివ్యాంగులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నియోజక వర్గంలో ఏర్పాటుచేయాలన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా రుణాలిచ్చి ఉపాధికి బాటలు వేయా లన్నారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వర్లు, నాగనరసింహ, బండిరాజు, భీమేష్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో తడిసిన మిరప

పాములపాడు : : అకాల వర్షంతో ఎండుమిరప తడి సింది.మండలంలోని మద్దూరు ఈ ఏడాది రైతులు ఎండు మిర పను పండించారు. పంట చేతికొచ్చాక మిరపను కళ్లాల్లో ఆరబెట్టారు. కురుస్తున్న వర్షా లతో చేతికొచ్చిన పంటను కాపాడుకునేందుకు పట్టలు కప్పుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

HOUSE FOR SALE
విశాఖపట్నం అల్లిపురంలో
గ్రౌండ్‌ఫ్లోర్ 13 లక్షలు,
1వ ఫ్లోర్ 12 లక్షలు
2వ ఫ్లోర్ 11 లక్షలు
మొత్తం కలిపి కూడా అమ్మబడును.
బ్యాంకులోను సదుపాయం కలదు.
సెల్ నెం : 9849655666



# దీవిస్ కర్మాగారానికి ఉత్తమ పురస్కార్ అవార్డు



భీమునిపట్నం: భీమిలి మండలం చిప్పాడులో ఉన్న దీవిస్ కర్మాగారానికి ఉత్తమ పురస్కార్ అవార్డు లభించింది. దీనిని రాష్ట్ర ముఖ్యమంత్రి సచివాలయంలో దివీస్ కంపెనీ ఎం.డి మధుసూదనరావు ప్రశంసా పత్రం పురస్కారం అందజేశారు. చిప్పాడ గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించడంతో పాటు సామూహిక మరుగుదొడ్లు చిప్పాడ పాఠశాలలో డిజిటల్ తరగతులు వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను ప్రభుత్వం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల పరిశీలించి దివిస్ కర్మాగారాన్ని ఎంపిక చేసిందని స్థానిక సామాజిక సేవా విభాగం అధికారి నాగరాజు విలేకరులకు తెలిపారు.

# దోమల నివారణకు చర్యలు ఏవి?

యానాం: పట్టణం నడిబోడ్డులో దోమల స్వైర విహారంవలన ప్రజలు భయబాంత్రులకు గురవు తున్నారు. వీటి నివారణకు మున్సిపల్ అధి కారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. పరిపాలనాధికారి కార్యాలయం ఆవరణలో స్థానిక మినీసివిల్ స్టేషన్ ఆవరణలో దోమలు తాకిడి తట్టుకోలేక ఉద్యోగస్తులు, ప్రజలు బయభ్రాంతలకు గురవు తున్నారు. గుంపులు గుంపులుగా దోమల దండు దాడులు చేస్తు న్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా డ్రైనేజ్‌లో నీరు నిల వుండిపోయి లార్వా పుట్టుకొచ్చి దోమల సంఖ్య గణనీయంగా పెరిగిపోతుంది. మున్సిపల్ సిబ్బంది ఈ డ్రైనేజ్‌లు పరిశుభ్రం చేయకపోవడం, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఉన్న డ్రైనేజులు శానిటరీ సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేయ వలసి ఉన్నప్పటికీ పట్టించుకోకపోవడం ఈ దోమలు పెరగడానికి ప్రధాన కారణం అని ప్రజలు వాపోతున్నారు. మరోపక్క దోమల నిర్మూ లనకు మున్సిపల్ సిబ్బంది. ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం రోజరోజుకు పెరిగి పోతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుండి ఈ దోమల సంచారం మొదలవుతుందని ఇరే పరిస్థితి కొనసాగితే అంటురోగాలు ప్రభలే అవకాశం ఉందన్నారు. దోమల నిర్మూలనకు తక్షణం చర్యలు చేపట్టాలని లేనియెడలా మున్సిపల్ ఖులధికారుల తీరుపై పరిపాలనా అధికారి కార్యాలయం ఎదుట దర్నా నిర్వహి స్తామని హెచ్చరించారు. గతంలో ఈ దోమల నిర్మూలనకు పాగ్ మిషన్‌తో మందు పిచకారి చేసి వీధులలో పొగద్వారా మున్సిపల్ అధి కారులు నివారణ చర్యలు చేపట్టేవారని ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడంలేదన్నారు. ఈ విషయంపై పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేశారు.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

## - ఎమ్మెల్యే పంచకర్ల



యలమంచిలి: యలమంచిలి నియోజకవర్గం శాసన సభ్యులు మరియు విశాఖ రూరల్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు మంగళవారం విశాఖపట్నంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయములో ముఖ్యమంత్రి సహాయ నిధి (చీఫ్ మినిస్టర్స్ రిలీఫ్ ఫండ్) ద్వారా నియోజకవర్గములోని 4 మందికి వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన రూ. 3,59,000 లక్షల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. యల మంచిలి మున్సిపాలిటి పరిధిలోని 23వ వార్డు (కోకిరాపల్లి)కి చెందిన గంటా విజయ (భర్త జి. గోవిందరావు)కు రూ. 2,39,000/- లక్షల చెక్కు ను, అచ్యుతాపురం మం డలంలోని ఎస్.సి.జెడ్ చెందిన చిప్పల బాబు రావు (తండ్రి అమ్మన)కు రూ. 40,000/- చెక్కును, యలమంచిలి మండ లములో జంపపాలెం గ్రామంనకు చెందిన అత్తిల్లి విజయలక్ష్మి (భర్త ఏ. సన్యాసిరావు)కు రూ. 50,000/- చెక్కును, మునగపాక మండ లం, వాడ్రపల్లి గ్రామంనకు చెందిన కోయిలాడ జోగినాయుడు (తండ్రి భోలోక)కు రూ. 30,000/- చెక్కులను లబ్ధిదారులకు అందజేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంజూరు చేయబడిన చెక్కులను సద్విని యోగము చేసుకోవలసినదిగా ఎమ్మెల్యే లబ్ధిదా రులను కోరారు.

# సమ్మె విరమించిన అధ్యాపకులు

యానాం: ఏడవ వేతన సంఘ సిఫార్సులను అమలుచేయాలని కోరుతూ చేపట్టిన సమ్మెను పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు విరమించారు. పుదుచ్చేరిలోని 18 సొసైటీలకు చెందిన బోధన, భోదనేతర సిబ్బంది చేపట్టిన నిరవాధిక సమ్మెను సోమవారం రాత్రి విరమించారు. పుదుచ్చేరిలోని ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులతో పాటు సొసైటీ కళాశాలలో పనిచేస్తున్న బోదన, బోదనేతర సిబ్బంది ఏడవ వేతన సంఘ సిఫార్సులను అమలు చేస్తానని పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణసామి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించినట్లు సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ రామ్‌కుమార్ ప్రకటించారు. దీంతో పుదచ్చేరి, కారైకల్, మాహే, యానాం ప్రాంతాలలోని వృతివిద్య కళాశాలలో పనిచేస్తున్న నాలుగు వేలమంది ఉద్యోగులు మంగళవారం నుంచి తమ విధులకు హాజరయ్యారు. ఏడువ వేతన సంఘ సిఫార్సులు అమలకు సంబంధించిన విధివిధానాల జివోను త్వరలో విడుదలచేస్మాని సిఎం నారాయణసామి తెలిపారు.

# నేడు అవంతీలో జాబ్ మేళా

భీమునిపట్నం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య శిక్షణా అభివృద్ధి సంస్థ మరియు అవంతి విద్యాసంస్థల సయుక్తంగా తగరపువలస అవంతీ ఇంజినీరింగ్ కళాశాలల లో ఈ రోజు నిర్వహిస్తున్నట్టు అవంతీ విద్యాసంస్థల చైర్మన్ మరియు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు . గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే ద్యేయం గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎ.పి ఎస్ ఎస్,డిఎఫ్ సంస్థ ద్వారా ప్రతీ జిల్లా లో అన్ని ప్రాంతాలలో ఈ ఉద్యోగ మేళాలు నిర్వహిస్తుందని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలి అని తెలియజేసారు. ఈ మెగా జాబ్ మేళాకు సుమారు 20 మెగా కంపినీలు హాజరు అవుతున్నాయని వీటికి పదవతరగతి. ఐ.టి.ఐ.ఇంటర్, డిగ్రీ, బి.టేక్, ఎం.బి.ఏ,డిప్లొమా అర్హత 2016,,2017,,2018 సంవత్సరాలలో పూర్తి చేసిన యువతీ యువకులు అర్హులని తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాకు సుమారు 20 మెగా కంపినీలు హాజరు అవు తున్నాయని. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విశాఖపట్నం పోలీస్ కమీషనర్ మహేష్ చంద్ర లడ్డా జాబ్ మేళాను ప్రారంభిస్తారని తెలిపారు. కళాశాల జనరల్ సేక్రటరీ డాక్టర్ ఎం ప్రియాంక మాట్లాడుతూ ముందుగా ఉఉఉ.నజూంంఎఉ.ఖఅ వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే జాబ్ మెళాకు ఉదయం తొమ్మిది గంటలకు హాజరు కావాలని అలాగే సర్టిఫికేట్ జెరాక్స్ తెచ్చు కోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిసిడెంట్ ఎం.నంధీష్, మేనేజింగ్ డైరెక్టర్ ఐ.శ్రావణ్ కుమార్, ప్రిన్సిపాల్ గణేష్, డైరెక్టర్స్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్, వి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

యలమంచిలి: యలమంచిలి మండలంలో బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్కో ఏఈ వెంకటరావు తెలిపారు. విద్యుత్తు లైన్‌లో మరమ్మత్తులు ఇందుకుగాను 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రంలో ఎల్.పి.డి.ఎస్ అభివృద్ధి పనులు నిమిత్తం ఉదయం 10:00 గంటల నుండి 4:00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కారణంగా యలమంచిలి, యర్రవరం, కొత్తపాలెం, కట్టుపాలెం, సోమలింగపాలెం, రామారాయుడుపాలెం ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది అన్నారు. దేనికి ప్రజలు సహకరించాలని కోరారు.

# అరబిందో ఆధ్వర్యంలో "రూపాంతరం" శిక్షణ

చోడవరం : విద్యార్థుల ఉన్నతికి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులే మార్గదర్శకం కావాలని రీసో ర్సు పర్సన్ సాయి భాస్కర్ తెలి యజేసారు. అరబిందో సొసైటీ ఆధ్వర్యంలో స్దానిక ఎం.ఆర్. సిలో ఎం.పి.యు.పి., ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు కు మంగళవారం ఎం.ఆర్.సి లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రీసోర్సు పర్సన్‌లు మాట్లాడుతూ ప్రభు త్వ పాఠశాలల సమగ్రాభి వృద్ధికి ఉపాధ్యాయులు బాధ్య త వహించాలన్నారు. సమగ్ర విద్య అభివృద్ధికి వినూత్న పద్ధతులు తెలిపారు. ఆహ్లాద కర వాతావరణం, ఒత్తిడి లేని బోధన ద్వారా సత్ఫలితాలే ఆసాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో గవరవరం ఉన్నత పాఠశాల హెచ్.ఎం., టి.వి.రమణ మాష్టారు, కె.వి .ఎం.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులపట్ల ఆదరణ చూపాలి



అన్నవరం: దేశంలో ప్రతిఒక్కరూ వయో వృద్దుల పట్ల ఆదరణ కలిగి వుండాలని మనిషి జీవితంలో వృద్దాప్యం అనేది దేవాలయం లోని గర్భాలయానికి చేరుకునే ఆఖరిమెట్టులాంటి ముఖ మండపం వంటిదని కాకినాడ భోగిగణ పతిపీఠం ఉపాసకులు దూసర్లపూడిరమణరాజు అన్నారు. మంగళవారం ఉదయం గణపతి పీఠం ప్రాంగణంలో సిహెచ్ వీరబాబు దాతృత్వంతో వయోవృద్దులకు దుప్పట్లు బియ్యం పంపిణీ చేసారు. రమణరాజు ఆధ్వర్యంలో జనవరి12 నుండి వివేకా అభ్యుదయసేవా సమితి చేపట్టిన స్వామివివే కానంద జయంతి మాసోత్సవాల సందర్భంగా సమితి అధ్యక్షులు పెంకేనూకరాజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భద్రాచల పాదయాత్రికుల గురుస్వామి వుంగరాల సుబ్బా రావు అధ్యక్షతన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జి వి ఎస్ శర్మ ప్రత్యేక అతిధిగా పాల్గొని వయో వృద్దులకు దుప్పట్లు, బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ వృద్దాప్యం అనేది సమాజానికి మార్గదర్శకత కలిగించే భగవద్గీత వంటిదని యువతీ యువకులు వారిని దైవసమా నంగా సేవించు కోవాలన్నారు. కార్యక్ర మంలో పట్టారామదాసు కాటమ రెడ్డిసత్యనారాయణ. చిత్తజల్లువీరభద్రరావు, చిలుకూరి మనోజ్ కుమార్. జగన్ బాబు.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భీమిలిలో చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం




భీమునిపట్నం: తూర్పుగోదావరి జిల్లా రాజ మహేంద్రవరం (రాజమండ్రి)లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జయహో బి. సి. వేదికగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు వెనుకబడిన కులాలకు ప్రక టించిన వారాలకుగాను, బి.సి.ల్ లో హర్షాతి రేకాలు వ్యక్తమయ్యాయి. మరొకసారి బి.సి ల వెన్నంటి ఉండేది ఒక్క తెలుగుదేశం పార్టీయే నని రుజువయ్యిందని భీమిలి డివిజన్ అద్య క్షులు గంటా నూకరాజు సమక్షంలో ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు యొక్క చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ. దేశంలోనే సగం మంది ఉన్న బి.సి.లకు రాజకీయ పరంగా సమన్యాయం జరగలేదు. బి.సి. ల యొక్క స్థితిగతులను చూసి చలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రిలో జరిగిన జయహో బి.సి. వేదికగా వరాల జల్లు కురిపించడం వల్ల . వెనుకబడిన కులాల్లో ఉన్న అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా ఉండడంతో రాష్ట్రవ్యాప్తంగా బి.సి.ల్లో ఆనందపడ్డారని, ఇప్పటికే 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు పింఛన్లు, చేనేత కార్మికులకు పింఛన్లు, మత్స్యకారులు ఉపయోగించే బోట్లకు ఆయిల్ సబ్సిడీలు ఇవ్వడం జరిగిందని అంతేకాకుండా రాజకులకు, బార్బర్ షాపుల్లో 100 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వడం జరిగిందని. బి.సి లు ఎప్పటికీ తెలుగుదేశం పార్టీతోనే ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, అధికార ప్రతినిధి మారోజు సంజీవకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గిడుతూరి శ్రీనివాసరావు,తెలుగు యువత అద్యక్షులు కనకల అప్పలనాయుడు, ప్రచార కార్యదర్శి ఊళ్ళ దుర్గారావు, గండిబోయిన పోలిరాజు, కొక్కిరి అప్పన్న, వియ్యపు పోతురాజు, వాడమొదలు సత్యారావు, రాజగిరి రమణ, దాసరి వెంకటేష్ , మట్టా దాసు, గూడుపు రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్‌లతో సమావేశం



విశాఖపట్నం: మంగళవారం ఉషోదయ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాస్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో బూత్ కన్వీనర్‌లతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పార్లమెంట్ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈ నెల చివరినాటికి అర్హులైన వారికి ఓటర్లుగా నమోదుకావాలని, దీనికి ప్రతిఒక్కరు తమతమ బూత్‌లలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. పార్టీలో వారి ఓట్లును మరియు అర్హులైన వారికి అందరినీ చేర్పించవలసిందిగా తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ అధనపు కార్యదర్శి నడింపల్లి కృష్ణంరాజు, వార్డు అధ్యక్షుడు, పార్లమెంట్ బూత్ ఇంఛార్జి సిహెచ్ కుమార్ మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# అన్నవరంలో అభివృద్ధికి నోచుకోని శ్మశాన వాటిక



అన్నవరం: రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న అన్నవరంలో అన్ని వసతులు ఉన్నాయి అనుకుంటే పొరపాటే. అన్నవరం పేరుకు గొప్ప ఊరుకు దిబ్బ అన్న చందనంగా ఉంది. వివరాలలోకి వెళ్ళితే అన్నవరంలో స్మశానం లేక ప్రజలు నాన అగచాట్లు పడుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా దేశ విఖ్యాతి పొందిన అన్నవరం గ్రామం మేజర్ పంచాయతీగా గుర్తింపు పొందింది. అలాంటి అన్నవరంలో ఐదు దశాబ్ద కాలంగా గ్రామ ప్రజలు స్మశాన భూమి కోసం ఎక్కని అధికారి కార్యాలయం మెట్లు లేవు మొక్కని ప్రజాప్రతినిధులు లేరు. అన్నవరంలో కైలాసభూమి కారువవ్వడంతో అంతిమ సంస్కారాలకు ప్రజలకు అగచాట్లు తప్పడంలేదు. దీనితో సత్యదేవుని గోశాల వెనుక పంపా కాలువకి ఆనుకనున్న ప్రాంతంలో అంత్యక్రియలు నిర్వహించేవారు. ఇక్కడ వసతులు లేక తుఫాన్ ప్రకృతి ప్రకోపాల సమయంలో మృతదేహాలు కొట్టుకెళ్లిన సందర్భాలు ఉన్నాయి. వర్షాకాలంలో పంపాకి భారీగా వరద నీరు చేరినప్పుడు. ఆ నీటిని విడుదల చేసినప్పుడు ఈ ప్రాంతమంత ముంపునకు గురైయ్యిది. ఇలాంటి పరిస్థితుల్లో పరమర్శకు వచ్చిన ప్రజాప్రతినిధులు , అధికారులు గ్రామశీలో అన్ని వసతులు నిర్మించి ఇస్తామని వాగ్దానాలు ఇచ్చేవారు. దశాబ్దాలు గడిచిన ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చక పోవడంతో విసిగిపోయిన గ్రామస్థులు తీవ్ర ఆవేదన చెంది తామే ఆ పనికి పూనుకోవాలని నిర్ణయించుకున్నారు. మృతి చెందిన వ్యక్తిని కిలోమీటర్ల మేర శవ యాత్ర చేసి మృతదేహాలను ఇక్కడికి తరలించాల్సి వస్తుంది. గ్రామంలో స్మశాననికి అనువైన పలు ప్రాంతాలు ఉన్నప్పటికీ వాటిలో నిర్మాణాలు చెయ్యటానికి ఎటువంటి ప్రతిపాదనలు చెయ్యలేదు. స్మశానాల నిర్మాణాల బాధ్యత గ్రామ పంచాయితీల పైనే ఉన్న ఇప్పటి వరకు అనేక పంచాయతీ పాలక వర్గాలు గ్రామంలో పాలన చేసిన ఏ పాలక వర్గం సరైన ప్రాంతాలని గుర్తించి అధికారులకు ప్రతి పాదనలు పంపిన పాపాన పోలేదు. దింతో దశాబ్ద కాలంగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. దేవస్థానం తరుపున కాని పంచాయతీ తరపున కానీ సరైన ప్రాంతాన్ని గుర్తించి కైలాసభూమి నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అయితే అన్నవరం గ్రామంలోని కొంతమంది ఈ ఇబ్బందులను పడలేక మృతదేహాన్ని సుదూర ప్రాంతాలైన పిఠాపురం, రాజమండ్రి తదితర ప్రాంతాలకు తరలించి అక్కడే అంత్యక్రియలు చేయవలసి వస్తుందని వాపోతున్నారు. అయితే ఇక్కడ గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సంస్థ అధిపతులు, రోటరీ మరియులైన్స్ క్లబ్ సభ్యులు, బ్రాహ్మణ సంఘ నేతలు తదితరులు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సరే పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. స్మశాన వాటిక లేని గ్రామం ఏదైనా ఉన్నది అంటే అది అన్నవరం గ్రామం అని చెప్పవచ్చు. కావున ఇప్పటికైనా సరే ప్రజాప్రతినిధులు అన్నవరం గ్రామంలోని స్మశాన వాటికపై దృష్టి పెట్టి అన్నవరం గ్రామంలో హిందూ స్మశాన వాటికకు ప్రత్యేకంగా స్థలం కేటాయించి దాని అభివృద్ధి చేస్తారని ప్రజా ప్రతినిధులను అన్నవరం గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# మార్కెట్‌ను పరిశుభ్రంగా నిర్వహించండి

## - జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : జ్ఞానాపురం హెూల్‌సేల్ కూరగాయల మార్కెట్ ను మరింత పరిశుభ్రంగా నిర్వహించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా మంగళవారం ఆయన మార్కెట్‌ను పరిశీలించి పలుసూచనలు చేశారు. మార్కెట్ యూనియన్ ప్రతినిధులతో మాట్లాడారు. మార్కెట్‌ను చెత్త లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని చెప్పినా ఫలితం లేదని పేర్కొన్నారు. టాయిలెట్స్ ఉన్నా వినియోగించడం లేదని, బహిరంగా మలమూత్ర విసర్జన చేయడం వలన అనారోగ్యం, అపరిశుభ్రతకు దోహదమవుతుందని అభిప్రాయ పడ్డారు. అదేవిధంగా డంపర్ బిన్లలో చెత్తను వేయకుండా రోడ్డంతా వేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. అవసరమైతే నూతనంగా మరిన్ని టాయిలెట్లు, యూరినల్స్ ఏర్పాటు చేస్తామని, పరిశీలించాలని జోనల్ కమిషనర్ రమణమూర్తికి ఆదేశించారు. మొత్తం మార్కెట్‌ను చెత్త, చిత్తు కాగితం, లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. వారం రోజుల పరిశీలించి పరిశుభ్రత సంతృప్తికరంగా లేకుంటే మార్కెట్‌కు తాళాలు వేసేస్తామని హెచ్చరించారు. ప్రజారోగ్యం, పరిసరాల పరిశుభ్రతకు లోపం వస్తే సహించేది లేదని పేర్కొన్నారు. మార్కెట్ యూనియన్ ప్రతినిధులు ఎక్కడికక్కడ డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా షాపు యజమానులు, కళాసులు టాయిలెట్స్ వినియోగించుకోనేలా, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని పేర్కొన్నారు.

పర్యటనలో సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, నాలుగవ జోనల్ కమిషనర్ రమణమూర్తి, ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీమోహన్, ఏసిపి అమ్మాజీరావు, టిపిఓ వెంకటేశ్వరరావు, ఇఇ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎర్రిగెడ్డను సందర్శించి చెత్త లేకుండా నిరంతరం తొలగించేలా చూడాలని కోరారు.

# సేఫ్‌గా ఇంటికి చేర్చే.. మిషన్ స్మార్ట్ రైడ్



సరదాగా.. సంతోషంగా గడుపొచ్చు.. కానీ ఆ సంతోషం మన కుటుంబం నుంచి దూరం కానివ్వొద్దు. జీవితంలో మనకు నచ్చినట్టుగా మనం ఉండొచ్చు.. కానీ మన లెక్కలేనితనం ఇతరులకు ప్రాణ సంకటం కావొద్దు. మనమే కాదు.. మన వల్ల ఇతరులు కూడా ప్రమాదం బారిన పడొద్దన స్ప ృహ ఉండాలి. అలా జాగ్రత్తపడే వాళ్లకు సాయపడుతుంది ఈ మిషన్ స్మార్ట్ రైడ్. డ్రింక్ సేఫ్..డ్రైవ్ స్మార్ట్ అన్నదే ఈ మిషన్ ఉద్దేశం.. ఇంతకీ ఈ మిషన్ స్మార్ట్ రైడ్ అంటే ఏంటి? ఈ కథనం చదువండి. మీకే తెలుస్తుంది.

ఎదుటివారిపట్ల ఏ శత్రుత్వం లేదు. కనీసం అంతకు ముందు వాళ్లను చూసిన పరిచయమూ ఉండదు. కానీ మీకు తెలియకుండానే మీరు వాళ్ల పాలిట యమకింకరులు అవుతున్నారు. మద్యం మత్తులో ప్రాణాలకు ప్రమాదం తెచ్చుకోవడంతోపాటు తమదారిలో తాము వెళుతున్న అమాయకుల ప్రాణాలు బలిగొంటున్నారు. అన్నింటికీ కారణం ఒక్కటే డ్రంక్ అండ్ డ్రైవ్. మద్యం సేవించడం తప్పా.. ఒప్పా.. అన్న చర్చ పక్కన పెడితే..ఆ మత్తులో ప్రమాదాలకు కారకులు కావడం ఎంతవరకు సమంజసమన్నదే ప్రశ్న? సరిగ్గా అలాంటి ఆలోచన నుంచి పుట్టిందే మిషన్ స్మార్ట్ రైడ్. మద్యం మత్తులో స్నేహితుడు కండ్లముందే ప్రాణాలు విడువడం భాగి నంద సాండిల్యను తీవ్రంగా కలచివేసింది. అమెరికాలో 2006లో జరిగిన ఈ సంఘటన ఆయనను తరుచూ వెంటాడేది. మద్యం సేవించే వారిని క్షేమంగా ఇంటికి చేరుకునేలా చేస్తే.. వారితోపాటు ఎదుటి వాహనదారుల కుటుంబాలను కాపాడవచ్చని నిర్ధారించుకున్నాడు నంద. అలా తన ఆలోచనలకు మిత్రులు, ప్రభుత్వాల సాయం జోడిస్తూ.. మిషన్ స్మార్ట్ రైడ్‌ను అందుబాటులోకి తెచ్చాడు.

నా పేరు భాగి నంద సాండిల్య. నేను న్యూయార్క్‌లో సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్‌గా పనిచేస్తున్నా. 2006లో నేను నా ఫ్రెండ్ ఒక పార్టీకి అటెండ్ అయ్యాం. తిరిగి వచ్చేటప్పుడు వాడొక్కడే స్పీడుగా నడుపుతున్నాడు. మేం చూస్తుండగానే సిగ్నల్ జంప్ దగ్గర కారు పల్టీ కొట్టింది. వాడు అక్కడికక్కడే చనిపోయాడు. ఆ బాధ నాలో ఉండిపోయింది. అలా రోజుకు ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ప్రమాదాల నుంచి కాపాడలేమా అని అనిపించింది. ఈ సమస్యపైన నేను సీరియస్‌గా వర్కవుట్ చేయడం మొదలు పెట్టా. అలా పుట్టిందే మిషన్ స్మార్ట్ రైడ్. తాగిన మైకంలో ఉన్న మనకు జస్ట్ ఒక్క క్లిక్‌తో క్యాబ్ లేదంటే మన బండి నడిపేందుకు డ్రైవర్ వచ్చేలా పరిష్కారం కనుక్కోవాలనుకున్నా. మిషన్ స్మార్ట్ రైడ్‌లో ఓలా, ఉబర్ క్యాబ్‌లను ఈజీగా బుక్ చేసుకోవడంతోపాటు ఫస్ట్‌రైడ్‌కు రూ.150 నుంచి రూ.200 వరకు డిస్కౌంట్ వస్తుంది. సో, డ్రింక్‌ను ఎంజాయ్ చేయడమే కాదు, క్షేమంగా ఇంటికి వెళ్లొచ్చు. మిషన్ స్మార్ట్ రైడ్‌ను తొలిసారిగా తెలంగాణలో 2015 డిసెంబర్ 31న ప్రారంభించాం. మిగిలిన రాష్ట్రాల్లో అమలుకు అనుమతులు లభిస్తున్నాయి. అదేవిధంగా అమెరికాలోని న్యూజెర్సీ, డెలవేర్ రాష్ట్రాల్లో పైలెట్ ప్రాజెక్ట్ కింద చేస్తున్నాం అంటూ ఈ ప్రాజెక్టు గురించి చెప్పాడు నంద.



**సురక్షిత ప్రయాణమే లక్ష్యం..**

మిషన్ స్మార్ట్‌రైడ్ కింద ఓలా లేదా ఉబర్ క్యాబ్ బుక్ చేస్తున్నప్పుడు ఆ లొకేషన్ కచ్చితంగా బార్ లొకేషన్ అయ్యి ఉండాలి. అంటే మనం బుక్ చేసిన క్యాబ్ డ్రైవర్‌కు మనం బార్‌లో, రెస్టారెంట్‌లో ఉన్నట్టుగా లొకేషన్ కనిపించాలన్నమాట. లేదంటే ఈ డిస్కౌంట్ వర్తించదు.

మిషన్ స్మార్ట్ రైడ్ ఆలోచన ముఖ్య ఉద్దేశం ఏంటంటే.. మీరు సొంతంగా బైక్ లేదా కారు నడుపుతూ వెళ్లి తాగిన మత్తులో ప్రమాదాల బారిన పడడం, ఎదుటివాళ్ల ప్రాణాలకు ముప్పు తేవడం కంటే సురక్షిత ప్రయాణానికి మిమ్మల్ని అలవాటు చేయడమే. ముఖ్యంగా తక్కువ సమయంలో ఎక్కువ తాగేవారి కోసం ఉద్దేశించింది.

అయితే కొందరు తాగకపోయినా, బార్ లొకేషన్‌లో ఉండి క్యాబ్ బుక్ చేసుకునే అవకాశమూ ఉంది. ఇలా కొంతవరకు మిస్‌యూజ్ తప్పదు. అయితే మంచి ఉద్దేశంతో మొదలుపెట్టారు కాబట్టి క్యాబ్ కంపెనీలు కూడా సేవలందించడానికి ముందుకొస్తున్నాయి.

# శాశ్వత ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వండి

**జీజీహెచ్ సూపరింటెండెంట్ రాఘవేంద్రరావు**

కాకినాడ : ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన పరికరాల ఏర్పాటుతోపాటు శాశ్వత ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఆ సంస్థ పేరు చిరస్థాయిగా నిలిచిపోవడమేకాక మరికొన్ని సంస్థలకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాఘవేంద్రరావు అన్నారు. సేవా కార్యక్రమాల నిర్వహణ ప్రచారంకోసం కాక అందుకొనే వారికి అండగా ఉండే విధంగా ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేయడం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి మరింతగా చేదోడువాదోడుగా పేషెంట్ కుటుంబాలకు ఆసరాగా వుంటుందని సూచించారు. కాకినాడ నగరంలో వున్న మూడు బరోడా బ్యాంకులు మరియు విశ్రాంతి బ్యాంకు అధికారులు సంయుక్తంగా కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి పసిపిల్లల వార్డులో నిర్వహించిన సేవా కార్యక్రమాన్ని జిల్లా వైద్యసేవా అధికారి టి.ఎస్.ఆర్.మూర్తి మరియు సూపరింటెండెంట్ రాఘవేంద్రరావులు లాంఛనంగా ప్రారంభించారు. డి.ఎమ్.అండ్ హెచ్.ఓ డా. మూర్తి మాట్లాడుతూ జాతీయ బ్యాంకులు నిర్వహించే అనేక కార్యక్రమాలలో ఇటువంటి ఆరోగ్య సేవా కార్యక్రమాలు నిర్వహించడం ముదావహమని దీనిద్వారా బ్యాంకు సిబ్బందిలో ఉన్న సేవా భావం గమనించవచ్చని అన్నారు. సమాజంలో ఉన్న ప్రతీఒక్కరు ప్రభుత్వఆసుపత్రిలో సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా పిలుపునిచ్చారు. సూపరింటెండెంట్ రాఘవేంద్రరావులు



మాట్లాడుతూ చిన్నపిల్లల వార్డులో అవసరమైన వైద్య పరికరాల ఏర్పాటుకు బ్యాంకు ఉద్యోగులు సహకరించాల్సిందిగా కోరారు. ఏటా సుమారు మూడువేలమంది శిశువుల జననం జరుగుతోందని ప్రభుత్వ పరంగా అందించే ప్రోత్సాహకాలతోపాటు బ్యాంకులు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించాల్సిందిగా కోరారు. ఉభయ గోదావరి జిల్లాలోతోపాటు విశాఖ జిల్లాలో కొంతభాగం ప్రాంతంలో ఉన్నవారికి ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలో సకాలంలో అందిస్తున్నామని అనుభవజ్ఞులైన వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండడం వల్ల మంచి వైద్యం అందుతుందన్న ఆశయంతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారని వివరించారు. పెరుగుతున్న జనాభా అనుగుణంగా మరింతగా ఆసుపత్రి అభివృద్ధి చేయాలన్న అవసరాన్ని గుర్తించి జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా ఆధ్వర్యంలో అనేక ప్రాజెక్టులను రూపొందించి అమలు చేస్తున్నామని అయినప్పటికి స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంకూడా అవసరమని ఆయన అన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మేనేజర్ ఆకెళ్ళ వెంకట భాస్కరం మాట్లాడుతూ ఆసుపత్రిలో అసరమైన వైద్యపరికరాల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను అందజేయాల్సిందిగా సూపరింటెండెంట్ రాఘవేంద్రరావును కోరారు. త్వరలో బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని ఆలోపు ఈ ప్రతిపాదన బ్యాంకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి అమలుఅయ్యేలాగ తప్పక కృషిచేస్తామని చెప్పారు. నవజాత శిశువులకు బ్యాంక్ ఆధ్వర్యంలో అవసరమైన మెడికల్ కిట్‌ను బ్యాంక్ ఉద్యోగుల సహకారంతో అందజేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ఉద్యోగులు అందరూ సమాజానికి ఇతోదికంగా సేవ చేయాలన్న ఆశయంతో ఈ భారీ కార్యక్రమాన్ని నిర్వహించడమేకాక కుటుంబ సభ్యులు అందరూ వచ్చి పాల్గొనడం మరింత ఉత్సాహాన్ని కలిగించిందన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా అధ్వ్యంలో దేశవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ఉంటామని వివరించారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్.ఎమ్.ఒ.డా. గిరిధర్ చిన్నపిల్లల విభాగ అధిపతి డా. కృష్ణప్రసాద్, సిఎస్.ఆర్.ఎమ్. డా.సుసీల, బ్యాంక్ అధికారులు సీనియర్ మేనేజర్ ఎ.వి.ఆర్. కిషోర్,బ్యాంక్ రిటైర్డ్ డిజిఎమ్ కె.నాగేశ్వరరావుతోపాటు 3 బ్యాంకుల సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష టన్నుల క్రషింగ్ చేస్తే ప్రభుత్వాన్ని నమ్ముతాం



అనకాపల్లి : తుమ్మపాల వీవీ రమణ సుగర్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించడం వెనుక ఎన్నికల కుట్ర ఉందని జనసేన పార్టీ ఎప్పటి నుంచో ఆరోపిస్తోందని, అది ఈ రోజు నిజమయ్యేలా అధికార పార్టీ వ్యవహరిస్తోందని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం మండిపడ్డారు. తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీకి చెరకు తరలించే రైతులు నిరంతరం పడుతున్న ఇబ్బందులపై పత్రికల్లో వచ్చిన వార్తలపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే సుగర్ ఫ్యాక్టరీని తెరిపించడానికి ప్రతిపక్షానికి బాధ్యత లేకపోయినా తాము విజయవాడలో 11 రోజుల పాటు దీక్ష చేసి ఫ్యాక్టరీకి నిధులు మంజూరు చేయించిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. కాకపోతే తమ ఉద్యమ ఫలితం బూడిదలో పోసిన పన్నీరు అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు కనీసం 909 టన్నుల చెరకు క్రషింగ్ జరగకపోతే గిట్టుబాటు కాదని, కానీ ఫ్యాక్టరీలో మాత్రం రోజుకు 400 టన్నులకు మించి క్రషింగ్ చేయకపోవడం వెనుక ఉన్న అసలు విషయం ఏమిటని ప్రశ్నించారు. టర్నోవర్ సాధించడానికి యంత్ర సామర్థ్యం సరిపోదని భావించే తాను తొలిసారి నిధులు మంజూరైన సందర్భంలోనే మలివిడతగా మరో 30 కోట్ల రూపాయలు విడుదల చేయాలని కోరుతూ మీడియా ద్వారా ముఖ్యమంత్రిని కోరిన సందర్భం గుర్తు చేసారు. లక్ష టన్నుల సామర్థ్యం ఉన్న ఫ్యాక్టరీలో 15 వేల టన్నుల క్రషింగ్ కూడా కష్టంగా మారడం అనేది పూర్తి రాజకీయ కుట్రగా ఆయన పేర్కొన్నారు. ఫ్యాక్టరీకి చెరకు తరలించే రైతులకు ఆహారం అందక, గాడెద్దులకు మేతలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నా అధికార పక్షం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఒకవేళ తాము కోరినట్లు ప్రభుత్వం అదనంగా మరో 30 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తే పరిస్థితి ఇలా ఉండేది కాదన్నారు. నెల రోజుల క్రితం చెరకు తరలించిన రైతులకు సైతం నేటికీ చెల్లింపులు జరగకపోవడం దగాకోరుతనం కాదా అని ప్రశ్నించారు. చెల్లింపులకు ట్రెజరీతో ముడిపెడితే ఆ దిశగా ముందుకు సాగే అక్షర జ్ఞానం రైతులకు ఉండదు కాబట్టి ఆ బాధ్యతను కూడా సుగర్ ఫ్యాక్టరీ అధికారులు తీసుకోవాలని ఈ సందర్భంగా సీతారాం కోరారు.

## గర్భిణీలు, కిషోర బాలికలు ఆరోగ్య పద్ధతులు పాటించాలి ...



చోడవరం : గర్భిణీలు, కిషోర బాలికలు తప్పనిసరిగా ఆరోగ్య పద్ధతులు పాటించాలని ఎస్.ఆర్పీ వై.భారతి తెలియజేసారు. మండలంలోని రాయపురాజుపేట గ్రామంలో మంగళవారం ఆరోగ్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆరోగ్య సిబ్బంది పోషకాహార విలువలు, సేంద్రీయ పద్ధతుల ద్వారా పాడిపంటల నిర్వహణ అనే ప్రాధాన్యతా అంశాలను తెలియజేసారు. ప్రతీ ఇంటిలో పెరటి మొక్కలను నాటుకొని, ఆకుకూరలను తీసుకోవాల్సిందిగా సూచించారు. అనంతరం గర్భిణీలకు పోషకాహార కిట్లు మాజీ సర్పంచ్ అచ్చెయ్యమ్మ చేతుల మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సత్యవతి, ఆశ వర్కర్లు, డ్వాక్రా మహిళా సంఘాల వారు తదితరులు పాల్గొన్నారు.

## పాటశాల విద్యార్దులకు హెల్త్ క్యాంపు



భీమునిపట్నం: భీమిలి మండలం చిప్పాడ దివీస్ కర్మాగారం వారు చిప్పాడ, గ్రామ పంచాయతిలో వున్న సిటి నగర్, మూలకుద్దు, కొసని వానిపాలెం, పాటశాలల్లో వున్న విద్యార్థిని విద్యార్దులు సుమారు 432 మందికీ హెల్త్ క్యాంపులో పిల్లలను పరిక్షించి ఉచితంగా మందులు పంపిణి చేసారు. ఈ హెల్త్ క్యాంపును జెడ్పీటీసీ సరగడ అప్పారావు ప్రారంభించారు.ఇందులో రాజుల తాళ్ళవలస మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ శ్రీలత, దివిస్ సామాజిక సేవా విభాగం అధికారి ఇ.ఎస్. నాగరాజు. పాటశాలల ఉపాద్యాయులు తదీతరులు పాల్గొన్నారు.

## చంద్రన్నబీమా పంపిణీ

భీమునిపట్నం: భీమిలి డివిజన్ 18వవార్డు ,గొల్లవీధిలో ఇటీవల మృతి చెందిన పంచదార్ల కనకరాజు భార్య పంచదార్ల పైడిరాజుకు చంద్రన్నభీమా పరిహారం రూ. 30 వేల బాండ్‌ను భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా.నూకరాజు అందజేసారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ పేద ప్రజలకోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు జరిగాయని అందులో భాగంగానే చంద్రన్నభీమా పథకంమని తెలిపారు. చంద్రన్నభీమాను ప్రతీ ఒక్కరూ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి. యోగి, గిడుతూరి శ్రీనివాసరావు, నెక్కిళ్ళ వెంకటరావు రాజగిరి రమణ, గండిబోయిన పోలిరాజు, గూడపురాజు తదీతరులు పాల్గొన్నారు.

## 49వ రోజుకు చేరిన దీక్షలు



అనకాపల్లి: అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం నాటికి 49 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న రైతులు పలువురు మాట్లాడుతూ జససేన నేత సీతారాం తమ వెంట ఉండి పోరాడకపోతే ఈపాటికి తమకు జరగాల్సిన అన్యాయం జరిగిపోయేదన్నారు. దీక్షలు చేపట్టడం వల్లనే అధికార పార్టీ కుట్రకు బ్రేక్ పడిందన్నారు. న్యాయం జరిగే వరకూ సీతారాం ఆధ్వర్యంలో తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, మళ్ల రాజా, రాజనాల శ్రీకాంత్, రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పారావు, బోర రాజు, ఉరుకూటి బాబూరావు, ఉరుకూటి సింహాద్రి పాల్గొన్నారు.

### మాదక ద్రవ్యాల బారి నుండి విద్యార్థులను కాపాడాలి

కాకినాడ : యువతను పెడదోవ పట్టించే మాదక ద్రవ్యాలు, మద్య నుండి కాపాడాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట డివైఎఫ్ఐ, ఐద్వా, మన ఊరు మన బాధ్యత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కాకినాడ రూరల్ మండలం ఇంద్ర పాలెం, చీడిగ, స్వామినగర్ ప్రాంతాల్లో ఈ మాదక ద్రవ్యాల వల్ల యువత, విద్యార్థులు వారి జీవితం నాశనం చేసుకుంటున్నారన్నారు. చిన్న వయస్సు పిల్లలు గంజాయి నల్లమందు తదితర మాదకద్రవ్యాలకు అలవాటు పడటమేకాకుండా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. దీనిపై జిల్లా పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకుని ప్రశాంత వాతావరణం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మేడిశెట్టి రామమోహన్,, మల్లంపల్లి గంగాధర్,పి ప్రకాష్, ఐద్వా సుభాషిణీ,రాణి,శేఖర్,డివైఎఫ్ ఉదయ భాస్కర్ కుమార్ , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బాధితునికి చెక్కు పంపిణి



భీమునిపట్నం: భీమిలి డివిజన్ పరిది లో ఉన్న కొండా వెంకటేశ్వరరావు అనే వ్యక్తి చాలా రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. చాలా ఆసుపత్రుల్లో చూపించిన లక్షల్లో ఖర్చు అవుతుందని, ఆపరేషన్ చేస్తే నయం అవుతుందని వైద్యులు చెప్పారు. పేదరికం, దానికితోడు అనారోగ్యం తొడు కావడంతో జీవితం మీద ఆశలు వదులుకున్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సూచనల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. మెడికల్ రిపోర్టులు చూసి చలించిన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు వెంటనే తక్షణ సాయం కింద నాలుగు లక్షల చెక్కు పంపించారు. ఇది చూసి కొండా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యుల ఆనందించారు. ఈ యొక్క చెక్కును మానవవ-నరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు వారికీ అందజేసారు.

ఈ కార్యక్రమంలో భీమిలి నియో జకవర్గ ఇన్‌చార్జ్ చిక్కాల విజయ్ బాబు, భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా.నూకరాజు, డి.ఎల్.డి. ఛైర్మన్ గాడు వెంకటప్పడు, అప్పి కొండ అప్పలనాయుడు, గిడుతూరి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లాట్ ఆలస్యమైతే.. పరిహారమే!

ఫ్లాట్లను డెవలపర్లు సకాలంలో అందించకపోతే.. వారి నుంచి కొనుగోలుదారులు వడ్డీ వసూలు చేయవచ్చని మహారాష్ట్ర రెరా ఛైర్మన్ గౌతమ్ ఛటర్జీ స్పష్టం చేశారు. అపార్టుమెంట్ అయినా విల్లా అయినా స్థలయజమానికీ అట్టి నిర్మాణంలో బాధ్యత ఉంటుందన్నారు. రెరాపై అవగాహన సదస్సును ఇటీవల తెలంగాణ రెరా అథారిటీ సీడీఎంఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ.. 1.1.2017 తర్వాత స్థానిక సంస్థల నుంచి అనుమతి తీసుకునే ప్రతి ప్రాజెక్టు రెరా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. కొందరు డెవలపర్లు ప్లాన్లను మారుస్తుంటారని.. అలాంటి మార్పుల్ని చేసినా.. రెరా పరిధిలోకి వస్తారని

వెల్లడించారు. రెరాకు సంబంధించి పలు కీలకమైన విషయాల్ని వివరించారు. సారాంశం ఆయన మాటల్లోనే..

ఒకవేళ డెవలపర్లు ఫ్లాట్లను అందజేయడం ఆలస్యమైతే.. కొనుగోలుదారులు వడ్డీని వసూలు చేయవచ్చు. రెరాలో పేర్కొన్న తేదీ కంటే ఏమాత్రం ఫ్లాట్ అప్పగింత ఆలస్యమైనా.. ఈ విషయాన్ని రెరా ద ృష్టికి తీసుకొస్తే పరిష్కారం లభిస్తుంది. ఒకవేళ, ప్రమోటర్ చెప్పిన తేది కంటే మరీ ఎక్కువ ఆలస్యం జరిగినట్లయితే.. రెరా చట్టం 2016 సెక్షన్ 18 ప్రకారం, ఆయా ప్రాజెక్టులో నుంచి కొనుగోలుదారులు నిష్క్రమించవచ్చు. తనకు రావాల్సిన సొమ్మును తీసుకుని వెనక్కి వచ్చే వెసులుబాటును రెరా చట్టం కల్పిస్తున్నది.

**కో- ప్రమోటర్..**

హైకోర్టు తీర్పు ప్రకారం కో- ప్రమోటర్ అనే పదం రెరాలో లేనే లేదు. కానీ, రెవెన్యూ రికార్డుల్లో స్థల యజమాని వాటా ఉంటే.. అట్టి స్థల యజమానిని కూడా ప్రమోటర్ (స్థలయజమాని)గా రెరాలో పేర్కొంటారు.

### కారాగారాలు మారి

# పరివర్తనా కేంద్రాలవ్వాలి

**ప్రిజన్ డిజైన్ పేరిట రెండు రోజుల సదస్సు .. శిక్షా కాలం తరువాత గౌరవంగా బతకాలి**

**రాష్ట్ర హెూంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప**




విశాఖపట్నం: కారాగారాలు శిక్షించే కేంద్రాలుగా కాకుండా.. పరివర్తనా కేంద్రాలుగా మారాలని రాష్ట్ర హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు.

విశాఖలో మంగళవారం ప్రిజన్ డిజైన్ పేరిట నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కారాగారాల్లో ఖైదీలకు ఎన్నో వృత్తుల్లో శిక్షణ ఇచ్చి శిక్షాకాలం పూర్తయిన తర్వాత వారు గౌరవంగా బతికే చర్యలు చేపట్టామన్నారు. సదస్సులో నిపుణులు చేసే సిఫార్సులను కూడా అమలు చేసి ఖైదీల సంక్షేమానికి పాటుపడుతామన్నారు. చంద్రబాబు దమ్మున్న నాయకుడని, ఎలాంటి సంక్షోభాలనైనా ఎదుర్కోగలరని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలతో అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీపీఆర్డీ అదనపు డీజీ దేశ్‌ముఖ్, 15 రాష్ట్రాల నుంచి 70 మందికిపైగా పోలీసు, జైళ్ల విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కాల్‌హెల్త్ ద్వారా విస్తృత సేవలు

**ఫ్రాంచైజ్‌ల ద్వారా విస్తృతమైన సేవలు**

**2,000కు పైగా నగరాలు మరియు పట్టణాలు**

**1 బిలియన్ మొబైల్ వినియోగదారులు**

**400 మిలియన్ల మందికి సేవలు సిద్ధం**




విశాఖపట్నం: ఎవ్విరిథింగ్ ఎబౌట్ హెల్త్ అనే నినాదంతో ప్రపంచంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ హెల్త్‌కేర్ సేవల ప్లాట్‌ఫాం భారతదేశ వ్యాప్తంగా తమ సేవలను విస్తరించనుంది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారిత ఇంటలిజెంట్ మరియు డిజిటల్ ప్లాట్‌ఫాం వల్ల వినియోగదారుడు ఎక్కడినుంచైనా అనుసంధానం కావచ్చు. దీని ద్వారా ప్రతి రోజు ఆర్థిక సంబంధమైన ప్రమాణాలు పొందవచ్చు. ఏపీ, తెలంగాణ, దేశ రాజధాని ఢిల్లీలో కూడా ఈ సంస్థ తన సేవలు విస్తృతం చేస్తోంది. అవసరాన్ని బట్టి ప్రజలకు ఆడియో, విడియో ద్వారా తన సేవలు అందిస్తుంది. కాల్‌హెల్త్ యొక్క ప్రధాన ఉద్దేశమేమనగా బాధితుల ఫోన్ కాల్ ద్వారా కూడా వైద్యులు తమ ముఖ్యమైన సహాయ సలహాలు అందిస్తారు. ప్రముఖ ఆసుపత్రులు, డయోగ్నిస్టిక్ సెంటర్ల ద్వారా ఇది తమ సేవలను విస్తృతం చేస్తుంది. కాల్ హెల్త్ సీఈఓ హరి మాట్లాడుతూ ఎప్పుడైనా, ఎక్కడైనా విశిష్టమైన వైద్యసేవలందించేందుకు తమ సంస్థ సిద్ధంగా ఉందన్నారు. ఉన్నతమైన వైద్య నైపుణ్యత, అధునాతనమైన టెక్నాలజీ దీని విశిష్టతలు.

కాల్‌హెల్త్ అందించే సేవలు అనారోగ్య సమస్యలు ఎదురుకాకుండా చూసుకోవడం, అనారోగ్య సమస్యలకు చికిత్స, నివారణ అంశాల్లో ప్రత్యేకతను, ప్రామాణికతను కలిగి ఉంది.

### మద్యం సేవించి వాహనం నడిపితే

# జైలు తప్పదు

**పరవాడ ట్రాఫిక్ ఎస్ ఐ రామకృష్ణ**



పరవాడ: స్థానికంగా పదవిలో నియమితులైన నూతన ట్రాఫిక్ ఎస్.ఐ. కె.రామకృష్ణ ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో యలమంచిలి రూరల్ లా అండ్ అర్డర్ ఎస్ గా ఫోర్త్ టౌన్ క్రైం ఎస్.ఐ.గా వన్ టౌన్ ట్రాఫిక్ ఎస్.ఐ.గా విధులు నిర్వహించి పరవాడట్రాఫిక్ ఎస్.ఐ.గా విధులు నిర్వహిస్తున్నారు. అయన మంగళవారము విజయభాను ప్రతినిదితో మాట్లడుతూ మద్యం సేవించి వాహనము నడిపితే ఎంతటి వారికైనా జైలు తప్పదని అన్నారు. లైసన్సు లేకుండా వాహనము నడపరాదని, త్రిబుల్ డ్రైవింగ్ చేసినా ,హెల్మేట్ ధరించకపోయినా చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా అయన అన్నారు.

### పలు రాష్ట్రాలకు

# కేంద్రం విపత్తు సాయం

**ఏపీకి రూ.900 కోట్లు**

ఢిల్లీ: ఈ మధ్య కాలంలో ప్రకృతి విపత్తులను ఎదుర్కొన్న పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు జాతీయ విపత్తు నిర్వహణ నిధులను మంజూరు చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన మంగళవారం జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో మొత్తం రూ.7,214.03 కోట్ల అదనపు నిధుల మంజూరుకు ఆమోదం తెలిపారు.

ఇందులో వరదలు, కొండచరియలు విరిగిపడడం లాంటి విపత్తులకు సంబంధించి హిమాచల్ ప్రదేశ్‌కు రూ.317.44 కోట్లు, ఉత్తరప్రదేశ్‌కు రూ.191.73 కోట్లు, కరవుతో అల్లాడుతున్న కర్ణాటకకు రూ.949.49 కోట్లు, మహారాష్ట్రకు రూ.4714.28 కోట్లు, గుజరాత్‌కు రూ.127.6 కోట్లు, కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరికి తుపాను సాయంగా రూ.13.09 కోట్లు అందించనున్నారు. గత సంవత్సరం వరుస తుపానుల తాకిడికి అతలాకుతలమైన ఆంధ్రప్రదేశ్‌కు రూ.900.4 కోట్లు కేటాయించారు.

కానీ గత ఏడాది తీవ్ర వరదలతో నష్టపోయిన తమిళనాడు, కేరళకు మాత్రం ప్రస్తుతానికి ఎటువంటి కేటాయింపులు లేకపోవడం గమనార్హం.

రాష్ట్రాన్ని కేంద్రం విస్మరిస్తోందంటూ తమిళనాడులో మోదీ మధురై పర్యటన సందర్భంగా నిరసనలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, రాధామోహన్ సింగ్, పలు శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, నీతి ఆయోగ్ సభ్యులు పాల్గొన్నారు.

### ఉచిత వైద్య శిబిరం ద్వారా

# సకాలంలో మెరుగైన వైద్యం

**శిబిరంలో పాల్గొన్న జిమ్‌సర్ వైద్య నిపుణులు .. పరీక్షల్లో రోగ నిర్ధారణ, మందుల పంపిణీ**

**ఎన్ఏడి వద్ద 99వ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శ్రీభరత్**



సాగర్‌నగర్: ఎమ్.పి.ఎమ్. ట్రస్టు మరియు ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం 42వ వార్డు ఎన్ఏడి జంక్షన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ప్రారం భించారు.

ఈ వైద్య శిభిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం స్థానికంగా ఉన్న గ్రామ పెద్దలను కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులుకు ఉచితంగా వైద్య సేవలు పొందాలన్నారు. ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీల సమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. ఎన్ఏడి జంక్షన్‌లో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో ఆధిక శాతం కంటి సమస్యలు, వినికిడి, మోకాళ్ళ నోప్పి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు.

కాగా మంగళవారం 230 మందికి దంత పరీక్షలు, 200 మందికి కంటి వైద్య పరీక్షలు, 250 మంరికి స్త్రీ సంబంధిత పరీక్షలు, 220 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిన్న అబ్బాయిలు.. నేడు అమ్మాయిలు సిరీస్ పట్టేశారు

మౌంట్ మాంగనుయ్: న్యూజిలాండ్ గడ్డపై టీమిండియా అద్భుత ప్రదర్శన సాగిస్తోంది. అటు పురుషులు.. ఇటు మహిళలు తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ కివీస్‌ను చిత్తుగా ఓడిస్తున్నారు. సోమవారం జరిగిన మూడో వన్డేలో న్యూజిలాండ్‌ను మట్టికరిపించి కోహ్లీసేన వన్డే సిరీస్‌ను సొంతం చేసుకోగా.. నేడు మిథాలీ సేన కూడా కివీస్ జట్టుపై వన్డే సిరీస్‌ను కైవసం చేసుకుంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్, న్యూజిలాండ్ అమ్మాయిల మధ్య మంగళవారం రెండో వన్డే జరిగింది. మిథాలీ సేన అద్భుతమైన బౌలింగ్‌తో కివీస్ జట్టును 161 పరుగులకు ఆలౌట్ చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు.. ఆరంభంలో కాస్త తడబడింది. తొలి ఐదు ఓవర్లలోనే ఓపెనర్ జెమిమా రోడ్రిగ్స్(0), దీప్తి శర్మ(8) ఔటయ్యారు. ఈ వన్డేలో స్మృతి (90), మిథాలీ (63) కలిసి 151 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టుకు విజయాన్ని అందించారు.

రెండో వన్డేలో భారత్ 35.2 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 166 పరుగులు సాధించింది. అటు తొలి వన్డేలోనూ భారత్ గెలుపొందడంతో మరో వన్డే మిగిలి ఉండగానే భారత జట్టు సిరీస్‌ను సొంతం చేసుకుంది.

# బీసీలందరికీ సమన్యాయం చేస్తాం

**సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తాం**

**బీసీల అభివృద్ధికి 3 వేల కోట్లు**

**ఆదరణ కార్యక్రమంలో పరికరాల పంపిణీ**

**రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం: రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నెలలలో నాలుగు వేల కోట్ల వ్యయంతో ఎనిమిది లక్షల యూనిట్లను సంక్షేమానికి రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేయడం జరిగిందని రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆనందపురం మండలంలో నాలుగవ విడత ఆదరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అభివృద్ధి మరియు సంక్షేమం రెండింటిని సమానంగా చూస్తూ రాష్ట్రాన్ని జెట్ స్పీడ్‌లో నడిపిస్తున్నారన్నారు. బీసీలందరికీ సమన్యాయం చేస్తూ ఎనిమిది ఫెడరేషన్లను కార్పోరేషన్లు గా మార్చడం రికార్డుగా చెప్పవచ్చునన్నారు. బిసి కులాల అభివృద్ధికి మూడువేల కోట్ల విలువైన వరాలను ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక లోటుతో పాటు, వనరులు చాలా తక్కువగా ఉన్నప్పటికీ సంక్షేమానికి మాత్రం అధిక ప్రాధాన్యత కల్పించి మిగిలిన రాష్ట్రాలలో మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తయారు చేయడానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి అభినందనీయులన్నారు. కాపు, బ్రాహ్మణ కార్పోరేషన్లను ఏర్పాటు చేసి వాటికి అభివృద్ధికి నిధుల నిచ్చిన ఘనత ఆయనదే అన్నారు. కాపు మరియు బిసి భవన్‌ల నిర్మాణాలకు మంజూరు చేయడంతో పాటు కాపుల కొరకు మెగా కళ్యాణ మండపం నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. నేడు ఎస్ సి మరియు బిసి కార్పోరేషన్లకు కలిపి మెగా గ్రౌడింగ్ మేళాను ఏర్పాటు చేయడం చాలా సంతోషించదగిన విషయమన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాలలో ఆదరణ కార్యక్రమంలో పలు యూనిట్లకు పని ముట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెసి 2 డా.సిరి, గిడ్డంగుల డైరక్టర్ మణి శంకరనాయుడు, ఎం పి పి , జెడ్ పి టి సి తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.






VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com